http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

మంగళవారం 6 జనవరి 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad



## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828




## బియ్యం ఉత్పత్తిలో మనమే నెంబర్ వన్

- చైనాను దాటేసిన భారత్
- ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఉత్పత్తిదారుగా భారత్
- 184 కొత్త పంట వంగడాలను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం
- దిగుబడి పెంచే విత్తనాల అభివృద్ధిలో కీలక ముందడుగు
- పప్పులు, నూనె గింజల ఉత్పత్తి పెంచాలని శాస్త్రవేత్తలకు సూచన

# మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకోండి

- పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా
- సమగ్ర విచారణ కోసం సివిల్ సూట్ ఫైల్ చేయమని సూచన
- కేంద్ర ప్రభుత్వ కమిటీకి తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనలను పరిశీలించి, అవసరమైతే ప్రాజెక్టును ఆపే నిర్ణయాధికారాన్ని ఇస్తాం.
- మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకుని అవకాశం ఇచ్చారు



ఢిల్లీ

పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్ట్ విషయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్ట్‌పై మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునేందుకు ప్రయత్నించండి అంటూ ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సూచించారు. అనంతరం, కేసు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా చేశారు. కాగా, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. ఈ ప్రాజెక్టుతో గోదావరిలో తమ వాటా తగ్గుతుందని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్ట్‌కు సంబంధించి మూడు పరిష్కారాలను సుప్రీంకోర్టు సూచించింది. సమగ్ర విచారణ కోసం సివిల్ సూట్ ఫైల్ చేయమని సూచన కేంద్ర ప్రభుత్వ కమిటీకి తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనలను పరిశీలించి, అవసరమైతే ప్రాజెక్టును ఆపే - మిగతా3లో



## కవిత కొత్త పార్టీ జాగృతి!

- రాజకీయంగా అందరూ మద్దతు ఇవ్వండి
- త్వరలోనే పార్టీ విధివిధానాలను ప్రకటిస్తా
- ఇంటి పార్టీ నుంచి అవమాన భారంతో బయటకు వస్తున్నా
- గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతాం.. సమస్యలపై పోరాడుతాం

హైదరాబాద్

ఎమ్మెల్సీ కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నారా? అంటే అవుననే సమాధానం చెప్పారు కవిత. సోమవారం నాడు శాసనమండలి నుంచి బయటకు వచ్చిన తరువాత గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు కవిత. కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు ప్రకటించారు. తన నేతృత్వంలో నడుస్తున్న జాగృతి సంస్థనే కొత్త పార్టీగా - మిగతా3లో



## అమెరికా నిర్బంధంలో వెనెజువెలా అధ్యక్షుడు...

- ఘాటుగా స్పందించిన చైనా
- ఇతర దేశాల సౌరభౌమత్వాన్ని అమెరికా ఉల్లంఘిస్తోందన్న చైనా విదేశాంగ మంత్రి
- ఏ దేశానికి అంతర్జాతీయ జడ్జిగా వ్యవహరించే అర్హత లేదని వ్యాఖ్య
- బలప్రయోగాన్ని చైనా ఎప్పుడూ సమర్థించదన్న వాంగ్ యీ

## సముద్ర ప్రతాప్ నౌక జలప్రవేశం



- నౌకా నిర్మాణం, మారిటైం సామర్థ్యం కలిగిన దేశాల్లో భారత్ ఓ కీలక అడుగు
- సముద్ర ప్రతాప్ నౌకను గోవా షిప్‌యార్డు సంస్థ నిర్మించింది
- సుమారు 60 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో సముద్ర ప్రతాప్‌ను తయారు చేశారు
- మారిటైం పొల్యూషన్, ఫైర్ ఫైటింగ్, సముద్ర , పర్యావరణ రక్షణతో పాటు కోస్తా తీర ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించనున్నది


## అత్యాచారం కేసులో దోషి.. పెరోల్‌పై 15వ సారి బయటకు వచ్చిన డేరా బాబా

- 40 రోజుల పెరోల్ పొందడంతో సునారియా జైలు నుంచి బయటకొచ్చిన గుర్మీత్
- 2017లో దోషిగా తేలినప్పటి నుంచి 15వసారి పెరోల్
- సిర్సాలోని డేరా ప్రధాన కార్యాలయంలో ఉంటాడని గుర్మీత్ అధికార ప్రతినిధి వెల్లడి



## ప్రత్యేక యాప్‌ల ద్వారా మోసాలు

- ప్రత్యేక యాప్‌లతో గాలం వేస్తున్న సైబర్ మోసగాళ్లు
- ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బలైపోతున్న యువత
- ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల ప్రాణాలు బలి తీసుకుంటున్న యువకులు
- ప్రత్యేక యాప్‌ల బెట్టింగులతో యువతకు గాలం
- రూ.లక్షల్లో డబ్బులు కొట్టేస్తున్న సైబర్ నేరగాళ్లు



హైదరాబాద్

లైన్ బెట్టింగ్ యువత ప్రాణాలు తీస్తోంది. ప్రతి ఒక్కరు సులువుగా డబ్బు సంపాదించేందుకు ఆశపడతారు. అందులో భాగంగా కొందరు యువత ఆన్‌లైన్ పందేలకు ఆకర్షితులై రూ.లక్షలు పోగొట్టుకుంటున్నారు. ఆ తర్వాత అవమాన భారంతో ప్రాణాలు తీసుకుంటున్నారు. ఒకదాని వెంట ఒకటి బెట్టింగ్, గేమింగ్ ఇలా పేరు ఏదైనా ఆన్‌లైన్ ఆటలు వారి ప్రాణాల మీదకు తెస్తున్నాయి. ఇలా అడ్డదారుల్లో డబ్బు సంపాదించాలి, రాత్రికి రాత్రే సంపన్నులు అవ్వాలనే అత్యాశ వల్ల చివరికి రూ.వేలు, రూ.లక్షలు - మిగతా3లో



## ఈ ప్రపంచం డొనాల్డ్ ట్రంప్ ముందు మోకరిల్లదు

- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ప్రపంచంలోని జనాభాను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు.
- ఎవరు రాజ్య విస్తరణకు ప్రయత్నించినా దాన్ని ఎక్కువ కాలం కొనసాగించలేరు
- హిట్లర్, ముస్సోలినీ లాంటి వాళ్లు కూడా అలాంటి ప్రయత్నాలు చేసి కనుమరుగై పోయారు
- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

## కవిత ఆరోపణలు.. చర్యలు తీసుకోని సీఎం

- టీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు
- రాజకీయ పార్టీ పెట్టే స్వేచ్ఛ అందరికీ ఉంటుంది
- బీఆర్ఎస్, హరీష్‌రావు, కేటీఆర్‌పై కవిత ఆరోపణల ఆధారంగా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య అంతర్గత ఒప్పందం కుదిరింది



హైదరాబాద్

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్టీ స్థాపించే అంశం ఆమె వ్యక్తిగతమని టీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడుతూ.. రాజకీయ పార్టీ పెట్టే స్వేచ్ఛ అందరికీ ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, హరీష్‌రావు, కేటీఆర్‌పై కవిత ఆరోపణల ఆధారంగా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. అందుకు సంబంధించిన ఆధారాలు ఇవ్వడానికి కవిత సిద్ధంగా ఉన్నా.. చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య అంతర్గత ఒప్పందం కుదిరిందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను కాపాడుతోంది.. - మిగతా3లో

# చరిత్ర సృష్టించనున్న సిద్ధరామయ్య!

**బెంగళూరు:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సరికొత్త రికార్డు సృష్టించనున్నారు. జనవరి ఆరు రేపటితో అత్యధిక కాలం ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి రికార్డును ఆయన సమం చేయనున్నారు. ఆ తరువాత రోజుతో అధిక కాలం పనిచేసిన వ్యక్తిగా కొత్త రికార్డు సృష్టించనున్నారు. ఈ నేపథ్యంలో కర్ణాటకలో ముఖ్యమంత్రి అనుచరులు, శ్రేయోభిలాషులు సంబురాలు చేసుకుంటున్నారు. కొద్ది రోజుల క్రితం కర్ణాటకలో ముఖ్యమంత్రి పీఠం కోసం జరిగిన హంగామా అంతా ఇంతా కాదు. ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఇద్దరూ సీఎం కుర్చీ కోసం పోటీపడ్డారు. ఈ నేపథ్యంలో హైకమాండ్ ఎంట్రీతో ప్రస్తుతానికి ఆ విషయం సద్దుమణిగింది. అయితే ఇదిలా ఉండగా ప్రస్తుతం సిద్ధరామయ్య సరికొత్త రికార్డు సృష్టించనున్నారు. రేపటితో అత్యధిక కాలం సీఎంగా పనిచేసిన కాలాన్ని సమం చేసిన ఆయన... ఎల్లుండితో ఆ రికార్డు బద్దలు కొట్టనున్నారు. ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డి. దేవరాజ్ ఉర్స్ ఇంతకాలం వరకూ అక్కడ అధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఉన్నారు. ఆయన 1972-77, 1978-80 కాలంలో సీఎంగా కర్ణాటకకు సేవలందించారు. మొత్తంగా ఆయన 7సంవత్సరాల 239రోజులు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే రేపటితో సిద్ధరామయ్య ఆరికార్డును సమం చేస్తారు. 2013-18తో పాటు 2023నుంచి ఆయన సీఎంగా కొనసాగుతున్నారు. దీంతో జనవరి ఏడుతో అత్యధిక కాలం కర్ణాటకకు సీఎంగా పనిచేసిన వ్యక్తిగా ఆయన రికార్డు




సృష్టించనున్నారు. అయితే ఈ రికార్డుపై సిద్ధరామయ్య స్పందించారు... “ప్రజల ప్రేమ ఆశీర్వాదం వల్లే ఇంతకాలం పాటు ముఖ్యమంత్రిగా సేవలంధించా, రాజకీయాల్లోకి ప్రవేశించేటప్పుడు మంత్రి, ముఖ్యమంత్రిగా సేవలంధిస్తానని నేను అనుకోలేదు. కేవలం ఎమ్మెల్యేగా గెలవాలనుకున్నాను“. అని సిద్ధరామయ్య అన్నారు. ఇప్పటివరకూ తాను మెత్తం 13 ఎన్నికల్లో పోటీచేస్తే ఎనిమిది ఎన్నికల్లో గెలిచానని తెలిపారు. తొలిసారి తాను ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ప్రజలే తనకు నిధులు సమకూర్చి గెలిపించారన్నారు. సచిన్ రికార్డును విరాట్ కోహ్లీ బద్దలుగొట్టినట్లుగా తాను వాటిని అధిగమించానని సిద్ధరామయ్య సరదాగా అన్నారు.

# సముద్ర ప్రతాప్ నౌక జలప్రవేశం

పనాజీ: భారతీయ కోస్టు గార్డుకు చెందిన సముద్ర ప్రతాప్ నౌక ఇవాళ జలప్రవేశం చేసింది. గోవాలో జరిగిన కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. సముద్ర ప్రతాప్‌ను పొల్యూషన్ కంట్రోల్ వెసల్‌గా వర్ణిస్తున్నారు. ఈ నౌకను స్వదేశీయంగా తయారు చేశారు. నౌకా నిర్మాణం, మారిటైం సామర్థ్యం కలిగిన దేశాల్లో భారత్ ఓ కీలక అడుగు వేసింది. సముద్ర ప్రతాప్ నౌకను గోవా షిప్‌యార్డు సంస్థ నిర్మించింది. సుమారు 60 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో సముద్ర ప్రతాప్‌ను తయారు చేశారు. ఇండియన్ కోస్టు గార్డు వద్ద ఉన్న నౌకల్లో సముద్ర ప్రతాప్ అతిపెద్ద నౌకగా గుర్తింపు తెచ్చుకున్నది. మారిటైం పొల్యూషన్, ఫైర్ ఫైటింగ్, సముద్ర , పర్యావరణ రక్షణతో పాటు కోస్తా తీర ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించనున్నది. మారిటైం సవాళ్లను ఎదుర్కొనే రీతిలో సముద్ర ప్రతాప్ యుద్ధనౌకను తయారు చేసినట్లు మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసే నౌకల్లో 90 శాతం స్వంత వస్తువులను వాడే రీతిలో ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆయన చెప్పారు. ప్రాథమికంగా పొల్యూషన్ కంట్రోల్ కోసం దీన్ని డిజైన్ చేశామన్నారు. సముద్ర పర్యారవణ రక్షణ వ్యూహాత్మక అవసరమని, నైతిక బాధ్యత అని ఆయన అన్నారు. అడ్వాన్స్‌డ్ ఎన్విరాన్మెంటల్ రెస్పాన్స్ సామర్థ్యం ఉన్న దేశాల్లో ఇప్పుడు ఇండియా కూడా అగ్రభాగాన నిలుస్తుందని మంత్రి అన్నారు. సముద్రాలు స్వచ్ఛంగా ఉంటే, వాణిజ్యం సురక్షితంగా సాగుతుందన్నారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో శాంతియుత, స్థిరమైన మారిటైం ఎన్విరాన్మెంట్ కోసం పాటుపడుతున్నట్లు చెప్పారు. సుముద్ర ప్రతాప్ నౌక సుమారు 114.5 మీటర్ల పొడుగు ఉంటుంది. 4200 టన్నులు బరువు ఉన్నది. సుమారు 22 నాట్ల వేగంతో ఇది ప్రయాణిస్తుంది.



# స్థానికంగా బలపడుతోన్న కమలం

**న్యూఢిల్లీ :** భారతీయ జనతాపార్టీ.. ప్రపంచంలో అత్యధిక సభ్యంత్వం కలిగిన పార్టీ. 12 ఏళ్లుగా దేశంలో అధికారంలో ఉంది. ఉత్తరాది పార్టీగా పదేళ్ల క్రితం వరకు బీజేపీకి ముద్ర ఉండేది. కానీ తర్వాత దక్షిణాదిన కూడా పాగా వేసింది. మహారాష్ట్ర, కర్ణాటకలో అధికారంలోకి వచ్చింది. కేరళ, తెలంగాణ, తమిళనాడులో పాగా వేయాలని ప్రయత్నిస్తోంది. ఇదిలా ఉంటే.. దక్షిణాదిలో బీజేపీ అర్బన్ పార్టీగానే గుర్తింపు ఉంది. కానీ 2025 డిసెంబర్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటింది. ప్రతిపక్ష కాంగ్రెస్‌ను వెనక్కి నెట్టింది. ప్రాంతీయ పార్టీలను మించి సీట్లు గెలిచింది. దీంతో క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతోందన్న సంకేతాలు వస్తున్నాయి. మహారాష్ట్ర, కేరళ, కర్ణాటక, గోవా, అరుణాచల్ ప్రదేశ్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించింది.



**మహారాష్ట్రలో..**

మహారాష్ట్రలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 117 స్థానాలతో ముందంజలో నిలిచింది. మిత్ర పక్షాలు ఈకనాథ్ శిండే శివసేన, అజిత్ పవార్ ఎన్‌సీపీ కలిసి 200+ సీట్లు సాధించాయి. మహాఘట్‌బంధన్‌కు 37 మాత్రమే వచ్చాయి. ఈ మైత్రి విజయం బీజేపీ దక్షిణ, పశ్చిమ రాష్ట్రాల్లో బలపడుతుందనడానికి నిదర్శనం.

**కర్ణాటకలో అధికార పార్టీకి షాక్..**

కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో పట్టణ స్థానిక సంస్థల్లో బీజేపీ 40 సీట్లతో ఆధిక్యం చెప్పింది. కాంగ్రెస్ 23, జేడీఎస్ ఒకటి, స్వతంత్రులు 2 మాత్రమే గెలిచారు. అధికార పార్టీని కాదని అక్కడి ఓటర్లు బీజేపీకి స్థానిక సంస్థల్లో అవకాశం కల్పించారు.

**గోవాలో..**

ఉత్తరాది రాష్ట్రం గోవాలో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఇక్కడ బీజేపీ?మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ కూటమి 32 సీట్లు సాధించింది. కాంగ్రెస్ 10, ఆప్ 1, స్వతంత్రులు 4. అధికార బీజేపీ స్థానిక స్థాయిలో బలపడినట్లు నిదర్శనం.

**అరుణాచల్ ప్రదేశ్..**

అరుణాచల్‌లో జిల్లా కౌన్సిల్‌లో బీజేపీ 170 సీట్లు, పంచాయతీల్లో 6,085 సీట్లు గెలిచాయి. పీపీఏ 648, ఎన్‌పీపీ 160, స్వతంత్రులు 627, కాంగ్రెస్ 216 గెలిచాయి. ఈశాన్య రాష్ట్రంలో బీజేపీ ఆధిపత్యం పెరగడం గమనార్హం.

**కేరళలో..**

కేరళ పంచాయతీల్లో యూడీఎఫ్ 505, ఎల్‌డీఎఫ్ 345, స్వతంత్రులు 64, బీజేపీ 26 సీట్లు గెలిచాయి. తిరువనంతపురం మున్సిపాలిటీలో బీజేపీ గణనీయ పురోగతి చెందింది. గతంతో పోలిస్తే చాలా పంచాయతీల్లో బీజేపీ విజయం షాధించింది. ఈ ఎన్నికలు బీజేపీ అట్టడుగుస్థాయి బలాన్ని చూపుతున్నాయి. అధికారంలో లేని రాష్ట్రాల్లో కూడా బీజేపీ బలపడింది. 2024 లోక్‌సభ తర్వాత పార్టీ స్థానిక స్థాయిలో దృష్టి పెట్టి, దక్షిణ?ఈశాన్యంలో పట్టు పెంచుకుంది. తెలంగాణలో కూడా ఇదే ట్రెండ్ కొనసాగుతోంది.

## ప్రపంచంలోనే అత్యంత భారీ శివలింగం..
## మధ్యలోనే నిలిచిపోయిన ప్రయాణం

ప్రపంచంలోనే అతిపెద్దదైన, అత్యంత బరువైన శివలింగం ప్రయాణం మధ్యలోనే నిలిచిపోయింది. తమిళనాడులోని మహాబలిపురంలో తయారైన శివలింగం అదివారం ఉదయం బీహార్‌లోని గోపాల్‌గంజ్‌కు చేరుకుంది. గోపాల్‌గంజ్‌లో గండక్ నది (నారాయణి నది) పై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరడంతో ఆ భారీ శివలింగాన్ని తరలించడం అక్కడి అధికారులకు పెద్ద సవాల్‌గా మారింది. ఈ భారీ శివలింగం బరువు సుమారు 210 టన్నులు కాగా.. దీనిని తరలిస్తున్న 106 చక్రాల ప్రత్యేక ట్రైలర్ (లారీ) బరువు మరో 160 టన్నులు. ఈ రెండింటి మొత్తం బరువును ఆ వంతెన మోయలేదని నిపుణులు చెబుతున్నారు. వంతెనపై చాలాచోట్ల పగుళ్లు ఉన్నట్లు ప్రాథమిక తనిఖీల్లో గుర్తించడంతో భద్రతాపరమైన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో పరిస్థితిని సమీక్షించేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, బీహార్ రాజ్యపుల్ నిర్మాణ్ నిగమ్ లిమిటెడ్ బృందాలను పిలిపించినట్లు జిల్లా కలెక్టర్ పవన్ కుమార్ సిన్హా తెలిపారు. బీహార్ మంత్రి అశోక్ చౌదరి కూడా గోపాల్‌గంజ్‌కు వచ్చి వంతెనను స్వయంగా పరిశీలించనున్నా రు. వారి పరిశీలన అనంతరం శివలింగం తరలింపుపై



క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. కాగా ఈ మహా శివలింగాన్ని తూర్పు చంపారన్ జిల్లా కేంద్రమైన మోతిహారిలోని విరాట్ రామాయణ్ ఆలయానికి తరలించాల్సి ఉంది. ఈ భారీ వాహనం మహాబలిపురం నుంచి 3,178 కిలోమీటర్ల దూరం ప్రయాణించి 32 రోజుల్లో ఈ వాహనం గోపాల్‌గంజ్‌కు చేరుకుంది. శివలింగం తూర్పు చంపారన్ చేరుకోవడానికి మరో రెండు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పటికీ, వాటి పరిస్థితి సంతృప్తికరంగా లేదని అధికారులు చెబుతున్నారు. ఒక మార్గంలోని వంతెన సామర్థ్యం సరిపోదని, మరో మార్గంలో కూడా అనేక చిన్న వంతెనలు, కల్వర్టులు ఉండటం తో భారీ వాహనం ప్రయాణించడం కష్టమని భావిస్తున్నారు. దాంతో శివలింగాన్ని సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చేందుకు అధికారులు అన్ని మార్గాలను అన్వేషిస్తున్నారు.

## బియ్యం ఉత్పత్తిలో మనమే నెంబర్ వన్



బియ్యం ఉత్పత్తిలో భారత్ సరికొత్త రికార్డు సృష్టించింది. ఇప్పటివరకు అగ్ర స్థానంలో ఉన్న చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఉత్పత్తిదారుగా అవతరించింది. ఈ విషయాన్ని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సోమవారం ఢిల్లీలో వెల్లడించారు. భారత్ 150.18 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఉత్పత్తి చేయగా, చైనా ఉత్పత్తి 145.28 మిలియన్ టన్నులకే పరిమితమైందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) అభివృద్ధి చేసిన 25 రకాల పంటలకు చెందిన 184 కొత్త వంగడాలను మంత్రి విడుదల చేశారు. అధిక దిగుబడినిచ్చే విత్తనాల అభివృద్ధిలో భారత్ గొప్ప విజయం సాధించిందని, ఇప్పుడు ప్రపంచ మార్కెట్లకు బియ్యాన్ని ఎగుమతి చేసే ప్రముఖ దేశంగా మారిందని అన్నారు. ఈ కొత్త వంగడాలను సాధ్యమైనంత త్వరగా రైతులకు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు. దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చేందుకు పప్పుధాన్యాలు, నూనె గింజల ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని వ్యవసాయ శాస్త్రవేత్తలకు మంత్రి సూచించారు. ప్రధాని మోదీ ప్రభుత్వ హయాంలోని గత 11 ఏళ్లలో 3,236 అధిక దిగుబడినిచ్చే వంగడాలకు ఆమోదం తెలిపినట్లు గుర్తుచేశారు. వాతావరణ మార్పులు, కరవు, నేలల లవణీయత వంటి సవాళ్లను తట్టుకునేలా ఈ కొత్త వంగడాలను రూపొందించినట్లు వివరించారు. ఒకప్పుడు ఆహార కొరత ఎదుర్కొన్న భారత్, ఇప్పుడు ప్రపంచ దేశాలకు వ్యవసాయ ఉత్పత్తులను సరఫరా చేసే స్థాయికి చేరిందని చౌహాన్ హర్షం వ్యక్తం చేశారు. ఐసీఏఆర్, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ప్రైవేట్ విత్తన కంపెనీల సమిష్టి కృషితోనే ఈ విజయం సాధ్యమైందని ఆయన తెలిపారు.

## అత్యాచారం కేసులో దోషి..
## పెరోల్‌పై 15వ సారి బయటకు వచ్చిన డేరా బాబా



డేరా సచ్చా సౌదా అధిపతి గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ 40 రోజుల పెరోల్ పొందడంతో సోమవారం సునారియా జైలు నుంచి విడుదలయ్యారు. తన ఇద్దరు భక్తురాళ్లపై అత్యాచారం చేసినందుకు 20 సంవత్సరాల జైలు శిక్ష అనుభవిస్తున్న ఆయన, 2017లో దోషిగా తేలినప్పటి నుంచి పెరోల్‌పై బయటకు రావడం ఇది 15వ సారి కావడం గమనార్హం. పెరోల్ కాలంలో, ఆయన హర్యానాలోని సిర్సాలో గల డేరా ప్రధాన కార్యాలయంలో ఉంటారని ఆ శాఖ ప్రతినిధి మరియు న్యాయవాది జితేందర్ ఖురానా తెలిపారు. 16 సంవత్సరాల క్రితం జర్నలిస్టు హత్య కేసులోనూ గుర్మీత్ సింగ్‌ను కోర్టు 2019లో దోషిగా తేల్చింది. గతంలో 2025 ఏప్రిల్‌లో 21 రోజులు, 2025 ఆగస్టులో కూడా 40 రోజుల పెరోల్‌పై ఆయన బయటకు వచ్చారు. మరోవైపు గుర్మీత్ సింగ్‌కు పెరోల్ ఇవ్వడాన్ని సిక్కు సంస్థలు వ్యతిరేకిస్తున్నాయి.

## అమెరికా నిర్బంధంలో వెనెజువెలా అధ్యక్షుడు



వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌లను అమెరికా సైనిక బలగాలు పట్టుకుని న్యూయార్క్‌కు తరలించిన ఘటన ప్రపంచవ్యాప్తంగా భారీ చర్చను రేపుతోంది. ఈ సంఘటనపై చైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మాట్లాడుతూ, అమెరికా తనను తాను ప్రపంచ పోలీస్‌గా భావించుకుని ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని ఉల్లంఘిస్తోందని మండిపడ్డారు. ఏ దేశానికి అంతర్జాతీయ న్యాయమూర్తిగా వ్యవహరించడానికి అర్హత లేదని, బలప్రయోగంతో తమ ఇష్టాలను రుద్దడం సరికాదని స్పష్టం చేశారు. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడం ద్వారానే ప్రపంచ శాంతి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితి అస్థిరంగా ఉందని ఆయన చెప్పారు. బలప్రయోగాన్ని చైనా ఎప్పుడూ వ్యతిరేకిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ చట్టాలు అన్ని దేశాల సార్వభౌ మత్వాన్ని రక్షించాలని అన్నారు. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించినప్పుడే ప్రపంచ శాంతి సాధ్యమవుతుందని తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా వెనెజువెలా చమురును అత్యధికంగా కొనుగోలు చేస్తున్న చైనా, ఈ ఘటనను ఏకపక్ష దురాక్రమణగా అభివర్ణిస్తూ అమెరికాపై తీవ్ర విమర్శలు గుప్పించింది. ఇలాంటి చర్యలు అంతర్జాతీయ సంబంధాలను మరింత దిగజారుస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది.

## ఈ ప్రపంచం డొనాల్డ్ ట్రంప్ ముందు మోకరిల్లదు



ప్రస్తుతం వెనెజువెలాలో నెలకొన్న పరిస్థితి ఈ ప్రపంచానికి మంచిది కాదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ప్రపంచంలోని జనాభాను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు. ఎవరు రాజ్య విస్తరణకు ప్రయత్నించినా దాన్ని ఎక్కువ కాలం కొనసాగించలేరని ఖర్గే అన్నారు. హిట్లర్, ముస్సోలినీ లాంటి వాళ్లు కూడా అలాంటి ప్రయత్నాలు చేసి కనుమరుగైపోయారని చెప్పారు. కొంతమంది కుటిల ఆలోచనలతో ప్రపంచ శాంతిని చెడగొట్టేందుకు ప్రయత్నించడం మంచిది కాదని అన్నారు. భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య శాంతిని నెలకొల్పడంలో తాను కీలక పాత్ర పోషించానని ట్రంప్ ఎప్పుడూ చెబుతుంటాడని, ఇప్పటివరకు దాదాపు 70 సార్లు ఈ విషయం చెప్పాడని తెలిపారు. ఈ ప్రపంచంలో తానే అత్యంత గొప్ప వ్యక్తినని, ఈ ప్రపంచం తనముందు మోకరిల్లుతుందనేది ట్రంప్ మాటలకు అర్థమని ఖర్గే చెప్పారు. కానీ ట్రంప్ ముందు మోకారిల్లాల్సిన అవసరం ఈ ప్రపంచానికి లేదని అన్నారు. మనం ప్రజాస్వామ్యంలో జీవిస్తున్నామని, ప్రజాస్వామ్య పద్ధతిలోనే ముందుకు పోతామని వ్యాఖ్యానించారు. ‘బతుకు, బతుకనివ్వు’ అనేది నెహ్రూ పాలసీ అని, అదే మా పాలసీ కూడా అని చెప్పారు. ట్రంప్ మాట్లాడిన ఒక ఆడియో విన్నానని, ‘మోదీకి నేనంటే గౌరవమని, నా మాట వింటాడని నాకు తెలుసు’ అన్నది ఆ ఆడియో సారాంశమని ఖర్గే అన్నారు. అంటే మోదీ తన కంట్రోల్‌లో ఉన్నాడనేది దీని అర్థమా..? అని ఆయన ప్రశ్నించారు. మోదీ ఎందుకు ట్రంప్ ముందు బెండ్ అవుతున్నాడో తనకు అర్థం కావడం లేదని అన్నారు. ఇది దేశానికి ప్రమాదకరమని చెప్పారు. నిన్ను ప్రజలు ప్రధానిగా ఎన్నుకున్నది ట్రంప్ చెప్పినట్లు తలూపడానికి కాదని అన్నారు.

# హైదరాబాద్‌లో 'ట్రౌట్' చేపల సాగు కేంద్రం

**రంగారెడ్డి :** హైదరాబాద్ శివారులో రెయిన్‌బో ట్రౌట్ చేపల పెంపకానికి సరికొత్త అధ్యాయం మొదలైంది. దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి భారీ స్థాయి రీసర్క్యులేటింగ్ ఆక్వాకల్చర్ సిస్టమ్ ఆధారిత ఫారమ్‌ను రేపు కేంద్ర మంత్రి ప్రారంభిస్తున్నారు. అత్యాధునిక సాంకేతికతతో వేడి వాతావరణంలోనూ శీతల నీటి చేపల పెంపకాన్ని ఇది సాధ్యం చేస్తుంది. గ్రామీణ యువతకు శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.మత్స్య పరిశ్రమలో సరికొత్త అధ్యాయానికి హైదరాబాద్ వేదికవుతోంది. సాధారణంగా హిమాలయాలు, శీతల పర్వత ప్రాంతాలకే పరిమితమైన 'రెయిన్‌బో ట్రౌట్' చేపలను.. ఇప్పుడు దక్షిణ భారతదేశపు ఉష్ణమండల వాతావరణంలో పెంచబోతున్నారు. దేశంలోనే మొట్టమొదటి భారీ స్థాయి రీసర్క్యులేటింగ్ ఆక్వాకల్చర్ సిస్టమ్ ఆధారిత రెయిన్‌బో ట్రౌట్ ఫారమ్‌ను కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ రేపు (జనవరి 5) ప్రారంభించనున్నారు.రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో స్మార్ట్ గ్రీన్ ఆక్వాకల్చర్ లిమిటెడ్ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు చేపల సాగు అనేది ఆయా ప్రాంతాల వాతావరణంపై ఆధారపడి ఉండేది. కానీ ఈ ప్రాజెక్ట్ ఆ అంచనాలను తలకిందులు చేసింది. అత్యాధునిక ప్రెసిషన్ ఇంజనీరింగ్ , నీటిని నిరంతరం శుద్ధి చేసే వాటర్ రీసర్క్యులేషన్ సాంకేతికతతో హైదరాబాద్ వంటి వేడి వాతావరణంలో కూడా ఏడాది పొడవునా శీతల నీటి చేపలను పెంచవచ్చని ఈ సంస్థ నిరూపించింది. వాతావరణం కంటే సాంకేతికతే సాగుకు ప్రాధాన్యతనిస్తుందని ఈ కేంద్రం చాటిచెప్పనుందికేవలం ఉత్పత్తి కేంద్రంగానే కాకుండా పరిశోధనా సంస్థగా కూడా పనిచేయనుంది. గ్రామీణ యువతకు, విద్యార్థులకు ఆటోమేషన్, బయోసెక్యూరిటీ, ఆధునిక ఆక్వాకల్చర్ పద్ధతులపై ఇక్కడ ప్రత్యక్ష శిక్షణ ఇస్తారు. తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడటమే కాకుండా, నూతన పారిశ్రామికవేత్తలు తయారయ్యే అవకాశం ఉంది. మత్స్య రంగాన్ని బలోపేతం



చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 2015 నుండి ఇప్పటివరకు సుమారు రూ. 38,572 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. ముఖ్యంగా కోల్డ్ వాటర్ ఫిషరీస్‌కు అంతర్జాతీయ మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఉంది. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్ వంటి రాష్ట్రాలకే పరిమితమైన ఈ సాగును ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నారు. ప్రస్తుతం ఏటా 14 లక్షల ట్రౌట్ విత్తనాల ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది.మత్స్య రంగాన్ని కేవలం జీవనోపాధిగానే కాకుండా, ఒక సాంకేతిక ఆధారిత ఎగుమతి రంగంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం. ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఇప్పటికే ఐటీబీపీతో ఒప్పందం చేసుకుని సరిహద్దు గ్రామాల్లో ఈ చేపల సరఫరాను ప్రోత్సహిస్తోంది. అదేవిధంగా జమ్మూ కాశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో ఫిషరీస్ క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నారు. హైదరాబాద్‌లో ప్రారంభం కానున్న ఈ సరికొత్త సాగు కేంద్రం, భవిష్యత్తులో దేశీయంగా చేపల వినియోగాన్ని పెంచడమే కాకుండా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించడంలో కీలక పాత్ర పోషించనుంది.

# ముందుకు సాగని ఆయిల్ పామ్...

**కరీంనగర్ :** రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు అభివృద్ధి కోసం కేటాయించిన ఫ్యాక్టరీ జోన్లలో ఒప్పంద నిబంధనల ప్రకారం పురోగతి సాధించని కంపెనీలపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. పురోగతి లేని ఆయిల్ పామ్ కంపెనీల ఫ్యాక్టరీ జోన్లను తగ్గిస్తూ, ఆయా ప్రాంతాలను తెలంగాణ ఆయిల్ ఫెడ్‌కు కేటాయిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ఆయిల్ పామ్ (ఉత్పత్తి, ప్రాసెసింగ్‌ని యంత్రణ) చట్టం, 1993, నిబంధనలు- 2008 ప్రకారం, ఆయిల్ పామ్ కంపెనీలు రైతు నాట్ల నుంచి 36 నెలల్లోపు ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి, ఫ్యాక్టరీ జోన్ పరిధిలో రైతులకు సేవలు అందించాల్సి ఉంటుంది.అయితే పలు కంపెనీలు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తూ, ప్రాసె సింగ్ యూనిట్ల ఏర్పాటు, నాట్ల విస్తరణ, నర్స రీ అభివృద్ధి వంటి అంశాల్లో నిర్లక్ష్యం ప్రదర్శించింది. వ్యవసామ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలుమార్లు సమీక్షలు నిర్వహించినప్పటికీ ఎటువంటి పురోగతి లేకపోవడం తో ప్రభుత్వం చర్యలు తీసుకుంది. లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కరీంనగర్ జిల్లాలో కేటాయించిన 44,527 ఎకరాల కు 6,721 ఎకరా ల్లో మాత్రమే ఆయిల్‌పామ్ సాగులోనికి తెచ్చింది. కరీంనగర్ జిల్లాకు సంబంధించిన ఫ్యాక్టరీ జోన్‌ను రద్దు చేసి తెలంగాణ ఆయిల్ ఫెడ్‌కు కేటాయించారు.మ్యాట్రిక్స్ పామ్ ఆయిల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా లో కేటాయించిన 30,552 ఎకరాలకుగాను, కేవలం 1,606 ఎకరాలు, అదేవిధంగా కేఎన్ బయోసైన్సెస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌కు హనుమకొండలోని 9 మండలాలు,



వరంగల్ జిల్లాలలోని 2 మండలాలు కలిపి 14,000 ఎకరాలు లక్ష్యం ఇవ్వగా, కేవలం 2,136 ఎకరాలనే సాగులోనికి తెచ్చారు. ఆ జిల్లాల్లో ఫ్యాక్టరీ జోన్లను పూర్తిగా రద్దు చేస్తూ, వాటిని ఆయిల్ ఫెడ్‌కు కేటాయించారు. ప్రభుత్వం పంటల మార్పిడి అవసరాన్ని తెలియజేసేలా, వంటనూనెల దిగుమతులపై ఆధారాన్ని తగ్గించాలన్న లక్ష్యంతో ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్, ఆయిల్ పామ్ కింద రాష్ట్రంలో ఈ కార్యక్రమా న్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని వ్యవసాయశాఖ సెక్రటరీ తెలిపారు.

# ఏసీల్లేకుండా ఫ్యూచర్ సిటీ

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. దేశానికే ఆదర్శంగా నిర్మించాలని సంకల్పించింది. తెలంగాణ విజన్ 2047లో భాగంగా దీనిని నిర్మిస్తోంది. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డి ఈ ఫ్యూచర్ సిటీలోనే ఎకనామిక్ సమ్మిట్ నిర్వహించారు. భారీగా పెట్టుబడులు రాబట్టారు. ఈ నేపథ్యంలో సీఎం మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏసీలు లేకుండా సిటీ నిర్మిచాలని భావిస్తున్నారు. ఏసీలకు ప్రత్యామ్నా యంగా డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ (డీసీఎస్) ప్రవేశపెడుతోంది. ఫ్యూచర్ సిటీని తెలంగాణ ప్రభుత్వం 30 వేల ఎకరాల్లో నిర్మించనుంది. రంగారెడ్డి జిల్లా మీరాఖాన్‌పేటలో ఈమేరకు పనులు జరుగుతున్నాయి. ఇందులో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ (సీబీడీ)లో ఏఐ సిటీ (300 ఎకరాలు), హెల్త్‌సిటీ (200 ఎకరాలు), ఎడ్యుకేషన్ హబ్ (500 ఎకరాలు), లైఫ్ సైన్సెస్ పార్క్ (3వేల ఎకరాలు) ఏర్పాటు.



గుజరాత్ గిఫ్ట్ సిటీ, పోచంపల్లి ఇన్ఫోసిస్, ఐటీ కారిడార్ గేట్‌వేల్లో ఇప్పటికే డీసీఎస్ విజయవంతమైంది.ఏసీల ఏర్పాటుతో వాయు కాలుష్యం పెరుగుతుంది. ఇప్పటికే ప్లాస్టిక్ రహిత నగరంగా హైదరాబాద్‌ను మాచ్చడంపై ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఈ క్రమంలో ఫ్యూచర్ సిటీలోనూ కాలుష్యం లేకుండా నిర్మించడంలో భాగంగా ఏసీలు లేకుండా చేయాలని నిర్ణయించింది. ఏసీలు వేడిని పెంచుతాయి. డీసీఎస్ ఒక సెంట్రల్ పాయింట్‌లో నీటిని చల్లబరిచి పైపుల ద్వారా భవనాలకు సరఫరా చేస్తుంది. గదులలోని ఎయిర్ హ్యాండ్లింగ్ యూనిట్లు ఈ చల్లని నీటితో ఉష్ణోగ్రత తగ్గిస్తాయి. వేడెక్కిన నీరు తిరిగి ప్లాంట్‌కు వెళ్తుంది. మళ్లీ చల్లబడి పైపల ద్వారా తిరిగి వస్తుంది.డీసీఎస్‌తో 30 శాతం విద్యుత్ ఆదా అవుతుంది. పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుంది. కార్బన్ ఉద్గారాలు 25?40% వరకు తగ్గుతాయి. ఫ్యూచర్‌సిటీలో మాల్స్, టౌన్‌షిప్‌లకు ఇది అనువైన మోడల్. దీర్ఘకాలంలో నిర్మాణ ఖర్చు తక్కువ, ఆస్తి విలువలు పెరుగుతాయి. తెలంగాణలో మొదటిసారి డీసీఎస్ ఫ్యూచర్ సిటీలో అమలవుతోంది. దీంతో ఈ నగరం గ్లోబల్ స్మార్ట్ సిటీల స్థాయికి ఎదుగుతుంది.

# కవిత ఆరోపణలు.. చర్యలు తీసుకోని సీఎం

-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డేనని బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండు ఒక్కటే అనడం ఎమ్మెల్సీ కవిత అవగాహనా లోపమని తెలిపారు. సోమవారం నాడు శాసన మండలికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. మండలిలో తనది ఇదే చివరి ప్రసంగమని కన్నీరు పెట్టుకున్నారు. ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని.. బలమైన శక్తిగా తాను మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తన రాజకీయ భవిష్యత్‌తోపాటు తాను ఎదుర్కొన్న పరిస్థితులు, బీఆర్ఎస్ పార్టీపై కవిత హాట్ కామెంట్స్ చేశారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఈ సందర్భంగా కవిత విజ్ఞప్తి చేశారు.

## కవిత కొత్త పార్టీ జాగృతి..!

-మొదటిపేజీ తరువాయి

అవతరించనుందని కవిత ప్రకటించారు. రాజకీయంగా అందరూ మద్దతు ఇవ్వండని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే పార్టీ విధివిధానాలను ప్రకటిస్తానన్నారు. ఇంటి పార్టీ నుంచి అవమాన భారంతో బయటకు వస్తున్నానని.. గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతామన్నారు. సమస్యలపై పోరాడుతామన్నారు. రాజకీయాల్లో మార్పు తెచ్చే వేదికగా జాగృతి అవతరిస్తుందన్నారు కవిత. అంతకుముందు శాసనమండలిలో మాట్లాడిన కవిత కన్నీటిపర్యంతం అయ్యారు. ఇదే తన చివరి ప్రసంగం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఓ వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని, బలమైన శక్తిగా తిరిగి చట్టసభలకు వస్తానంటూ కవిత చెప్పారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. అయితే, ఎమ్మెల్సీ కవిత తాజా వ్యాఖ్యలతో ఆమె కొత్త పార్టీపై కొన్ని నెలలుగా సాగుతున్న ప్రచారానికి తెరపడింది.

## మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకోండి

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయాధికారాన్ని ఇస్తాం.

3. మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకుని అవకాశం ఇచ్చారు.

**జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు..**

అంతకుముందు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు ప్లానింగ్ దశలోనే ఉంది కదా?. ప్లానింగ్ డాక్యుమెంటేషన్ ప్రిపరేషన్‌కి ఏపీ నిధులే వృధా అవుతాయి కదా?. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీ ఏర్పాటు చేసింది. ఈ పిటిషన్ విచారణ అర్హతను పరిశీలిస్తున్నాం. సివిల్ సూట్ ఫైల్ చేస్తేనే సమగ్రంగా విచారణ జరపవచ్చు. ప్రాజెక్టు ఆపాలన్న మీ అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వ కమిటీ పరిశీలించేలా చూడమని ఆదేశాలు ఇస్తాం. అలాగే మధ్యవర్తిత్వం ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకునే ప్రయత్నం చేయండి అని అన్నారు.

**ఏకపక్షంగా నిర్మాణం..**

అనంతరం, తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి వాదనలు వినిపిస్తూ.. 'వరద జలాల పేరుతో మాకు కేటాయించిన నీటి వాటాను తరలించుకునే ప్రయత్నం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారు. ప్రాజెక్టుపై వెంటనే సుప్రీంకోర్టు స్టే ఇవ్వాలి. గోదావరిలో తెలంగాణకు 968 టీఎంసీల నీటి వాటా ఉంది. పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్టుతో మా వాటా తగ్గుతుంది. ఈ ప్రాజెక్టును ఆపాలని కేంద్ర జల సంఘం ఇచ్చిన ఆదేశాలను ఏపీ పట్టించుకోవడం లేదు. సీడబ్ల్యూసీ ఛైర్మన్ నేతృత్వంలో ఇటీవల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి ప్రాజెక్టును ఆపే అధికారం లేదు. సుప్రీంకోర్టు వెంటనే జోక్యం చేసుకొని ఈ ప్రాజెక్టును ఆపాలన్నారు.

**రాష్ట్ర ప్రాజెక్ట్ మాత్రమే..**

మరోవైపు.. ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ..'పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టులో మేము నిబంధనలు ఉల్లంఘించలేదు. కేవలం మేము ప్లాన్ రెడీ చేసుకుంటున్నాం. సముద్ర జలాలు వృథా అవుతున్నాయి. వాటిని రాయలసీమకి అందించాలనుకుంటున్నాం. ఇది రాష్ట్ర ప్రాజెక్టు మాత్రమే జాతీయ ప్రాజెక్టు కాదు. మా రాష్ట్ర అవసరాలపైన ప్లానింగ్ చేసుకునే అధికారం ఉంది. మేము పీఎఫ్ఆర్, డీపీఆర్‌లను తయారు చేస్తున్నాము అని తెలిపారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు సూచించిన పరిష్కారాలపై తెలంగాణ ప్రభుత్వం నిర్ణయాన్ని తెలుసుకునేందుకు సమయం ఇవ్వాలని అభిషేక్ సింఘ్వీ కోరారు. అనంతరం, కేసు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా చేశారు.

## ప్రత్యేక యాప్‌ల ద్వారా మోసాలు

-మొదటిపేజీ తరువాయి

నష్టపోతున్నారు. ఆ అప్పులు తీరే దారి లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇలాంటి ఘటనలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో వెలుగులోకి వచ్చాయి.

కమలాపూర్ మండలం అంబాలకు చెందిన శ్రీకాంత్ పీజీ చదివాడు. ఫోన్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్‌ల కోసం రూ.13 లక్షల అప్పులు చేశాడు. ఆ అప్పులు తీర్చలేక మనస్తాపంతో డిసెంబర్ 25న గడ్డిమందు తాగాడు. కుటుంబ సభ్యులు ఆయనను 108 వాహనంలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. గత సంవత్సరం జనవరిలో వర్ధన్నపేట మండలం ఇల్లందకు చెందిన రాజ్‌కుమార్ అనే యువకుడు బెట్టింగ్ యాప్‌ల్లో రూ.30 లక్షలు పోగొట్టుకున్నాడు. పోయిన డబ్బు తిరిగి సంపాదించలేక మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఓ గృహిణి బెట్టింగ్ యాప్‌లో జూదం ఆడి, రూ.2 లక్షలు పోగొట్టుకుంది. కుటుంబ సభ్యులు మందలించడంతో ఆత్మహత్యకు యత్నించింది. ఆసుపత్రిలో చికిత్స అందించడంతో ఆమె బతికింది.

: ప్రస్తుతం ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తర్వాత జూదం, క్రికెట్, రమ్మీ తదితర బెట్టింగ్ మోసాలు పెరిగాయి. ఈ బెట్టింగ్ కోసం మోసగాళ్లు ప్రత్యేక యాప్‌లను రూపొందించి బెట్టింగులతో యువతకు గాలం వేస్తున్నారు. ఇలా ఆకర్షితులైన వారు బెట్టింగ్ కోసం అప్పులు చేసి ఆస్తులు, ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.

బెట్టింగ్‌లో భాగంగానే ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ విషయానికొస్తే ఇక అంతే సంగతులు. ఈ ఆట 20 ఓవర్ల మ్యాచ్ కావడంతో బంతి, బంతికి లేదా జట్ల గెలుపోటములపై పందెం కాస్తున్నారు. రూ.500 నుంచి రూ.10వేల వరకు బెట్టింగుల్లో పెడుతున్నారు. దీనికోసం ప్రత్యేకంగా గదులను అద్దెకు తీసుకొని బెట్టింగులు నిర్వహిస్తున్నారు. అలాగే ఇంటర్‌నెట్ సెంటర్లు, నగర శివార్లలో అడ్డాలు ఏర్పాటు చేసుకొని పందేలు నిర్వహిస్తున్నారు. క్రికెట్ మ్యాచ్‌లు చూసే యువకులను లక్ష్యంగా చేసుకొని ఈ దందా కొనసాగిస్తున్నారు. పందెం కాసిన వారికి మొదట రూ.వందల్లో ఎరగా వేసి ఆకర్షిస్తారు. ఆ తర్వాత రూ.వేలు, రూ.లక్షలు కాజేస్తారు.

"యువత బెట్టింగ్ యాప్‌లకు దూరంగా ఉండాలి. మొదట డబ్బులు గెలిచినట్లు భ్రమ కల్పిస్తారు. అలవాటు పడిన తర్వాత పదే పదే ఆడాలనిపిస్తుంది. దీంతో అప్పులు తెచ్చి మరీ బెట్టింగ్ యాప్‌లో పెట్టుబడి పెట్టి ఇబ్బందులు పడతారు." – సీపీఎస్ ఏసీపీ సదయ్య

**ఇలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలి :**

క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం, మంచి అలవాట్లు, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలి. కొన్నిసార్లు ఆలస్యం అయినప్పటికీ సత్ఫలితాలు సాధ్యమవుతాయని విశ్వసించాలి.

సులభంగా ఆదాయ వచ్చే మార్గం వైపు మొగ్గుచూపకుండా తమకు తామే నియంత్రించుకోవాలి.

బంధువులు, స్నేహితుల్లో ఎవరైనా ప్రమాదకరంగా ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటుపడటం గుర్తిస్తే పెద్దలకు సమాచారం అందించాలి. అవసరమైతే కౌన్సిలింగ్ ఇప్పించాలి.

బెట్టింగ్ విషయంలో ప్రోత్సహించినట్లు ఎవరైనా మాట్లాడినా, మొబైల్లో సంక్షిప్త సమాచారం, కాల్స్ వచ్చినా పెద్దల దృష్టికి తీసుకెళ్లాలి.

# ఓదెల ఆర్‌ఓబీ పనులు వేగవంతం చేయాలి

**రైల్వే అధికారులతో సమావేశమై స్థల పరిశీలన చేసిన ఎంపీ వంశీకృష్ణ**



**అగ్ని ధార న్యూస్ (పెద్దపల్లి) :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని రైల్వే గేటు వద్ద నిర్మించనున్న రైల్వే ఓవర్‌బ్రిడ్జి (ఆర్‌ఓబీ) పనుల పురోగతిపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ రైల్వే అధికారులతో కలిసి స్థల పరిశీలన నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఆర్‌ఓబీ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, పనులు ఏ స్థాయిలో ఉన్నాయన్న దానిపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్‌ఓబీ అలైన్మెంటును పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ఓదెల ఆర్‌ఓబీ అంశంపై ప్రశ్నించగా, ఆయన అనుకూలంగా స్పందించి రైల్వే శాఖ తరపున రీసెర్చ్‌కు పంపేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారని పేర్కొన్నారు. అలాగే అగ్రౌండ్ ఇన్‌స్పెక్షన్‌లో తాను కూడా పాల్గొనవచ్చని మంత్రి సూచించినట్లు తెలిపారు. దాని భాగంగానే ఈరోజు రైల్వే అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించామని చెప్పారు. ఆర్‌ఓబీ నిర్మాణం వల్ల సామాన్య ప్రజలకు ఇబ్బందులు లేకుండా, పునరావాసం (రీహాబిలిటేషన్) తక్కువగా ఉండేలా అలైన్మెంట్ రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలు పరిష్కరించేలా ఆర్‌ఓబీని అత్యంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే ఎల్సీ39 కునారం ఆర్‌ఓబీ, ఎల్సీ49 కుందనపల్లి, ఎల్సీ48 చీకురాయి ఆర్‌ఓబీలకు ఎస్టిమేషన్లు తయారవుతున్నాయని తెలిపారు. అలాగే గౌరెడ్డిపేట వద్ద ఆర్‌ఓబీకి వంద శాతం ఫండింగ్ మంజూరైందని వెల్లడించారు. ఎల్సీ46 పెద్దంపేట, ఎల్సీ52 ప్రాంతాల్లో ఎస్టిమేషన్ ప్రక్రియ కొనసాగుతోందని, ఎల్సీ44 అందుగుల పల్లికి కూడా త్వరలో ఎస్టిమేషన్ సిద్ధమవుతుందని ఎంపీ పేర్కొన్నారు. ఆర్‌ఓబీ నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారులు ప్రసాద్, సుశాంత్‌లకు సూచించారు. తదుపరి ఓదెల రైల్వే స్టేషన్‌ను సందర్శించిన ఎంపీ ప్రయాణికులతో మాట్లాడారు. స్టేషన్‌లో తాగునీరు, టాయిలెట్లు వంటి మౌలిక వసతులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని ఎంపీ హామీ ఇచ్చారు.

# మావోయిస్టులకు 2025 పరాజయం





ఛత్తీస్‌గఢ్‌లో నిర్వహించిన వారోత్సవాల్లో పాల్గొన్న మావోయిస్టులు, ఆదివాసీలు (మావోయిస్టులు విడుదల చేసిన చిత్రం)

**ఉనికి నిలబెట్టుకోవడం ఇక అసాధ్యమే!**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** 2025 సంవత్సరం భారత అంతర్గత భద్రతా చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలిచిపోనుంది. దశాబ్దాలుగా అడవుల్ని తమ స్థావరాలుగా చేసుకుని, సాయుధ పోరాటాన్ని కొనసాగించిన మావోయిస్టు ఉద్యమం ఈ ఏడాది తీవ్ర పరాజయాన్ని చవిచూసింది. ఒకప్పుడు 'ఎర్రజెండా సామ్రాజ్యం'గా చెప్పుకున్న దండకారణ్య ప్రాంతం 2025లో భద్రతా బలగాల ఆధిపత్యంలోకి వెళ్లిపోయింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన "మావోయిస్టు రహిత భారత్" లక్ష్యం ఈ ఏడాది మరింత వాస్తవానికి దగ్గరైంది.

## అడవి సామ్రాజ్యానికి అస్తమయం

ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో భద్రతా బలగాలు 2025లో వరుస విజయాలను నమోదు చేశాయి. గతంలో ఎన్నడూ లేనంతగా ఒక్క ఏడాదిలోనే 200 మందికి పైగా మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో మృతి చెందడం ఈ ఏడాది ప్రత్యేకత. అబూజ్‌మడ్ వంటి 'అభేద్య కోటల'గా పేరున్న ప్రాంతాల్లోకి చొచ్చుకెళ్లి అగ్రనేతలను మట్టుబెట్టడం మావోయిస్టు శిబిరాల్లో తీవ్ర భయాందోళనలకు కారణమైంది.

## ఆపరేషన్ 'కగార్' మెరుపు దాడులు

కేంద్ర హోంశాఖ నేతృత్వంలో అమలైన ఆపరేషన్ కగార్ 2025లో మావోయిస్టులకు తుది దెబ్బగా మారింది. డ్రోన్ టెక్నాలజీ, శాటిలైట్ మ్యాపింగ్, ఆధునిక నిఘా వ్యవస్థలు, గ్రేహౌండ్స్ వంటి ప్రత్యేక దళాల సమన్వయంతో అడవులను జల్లెడ పట్టారు. జూన్, సెప్టెంబర్ నెలల్లో జరిగిన రెండు భారీ ఆపరేషన్లలోనే దాదాపు 60 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఇందులో కోట్ల రూపాయల రివార్డులు ఉన్న సీనియర్ క్యాడర్ సభ్యులు ఉండటంతో పార్టీ నాయకత్వం పూర్తిగా కుదేలైంది.

## అగ్రనేతల పతనం కుప్పకూలిన మేధోమథనం

2025లో మావోయిస్టు సెంట్రల్ కమిటీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉంటూ పార్టీని నడిపించిన కీలక నేతలు కొందరు అనారోగ్య కారణాలతో, మరికొందరు ఎన్‌కౌంటర్లలో మరణించారు. వృద్ధనేతల మీదే ఆధారపడిన పార్టీకి కొత్త నాయకత్వం ఎదగకపోవడం పెద్ద సమస్యగా మారింది. ఒకప్పుడు 'రక్షకుడు'గా భావించిన మాడ్వీ హిడ్మా కూడా ఎన్‌కౌంటర్ కావడంతో ఉద్యమం పూర్తిగా దిశాహీనమైంది.

## మారిన ఆదివాసీల మనస్తత్వం

మావోయిస్టుల పతనానికి బలగాల దాడులతో పాటు స్థానిక ఆదివాసీల మద్దతు తగ్గిపోవడం ప్రధాన కారణంగా మారింది. 2025లో రోడ్లు, సెల్ టవర్లు, పాఠశాలలు, వైద్య సదుపాయాలు వేగంగా విస్తరించాయి. "తుపాకీ పట్టడం వల్ల జీవితం మారదు" అనే అవగాహన ఆదివాసీ యువతలో పెరిగింది. దీంతో సమాచారం ఇచ్చే వ్యవస్థ బలపడగా, మావోయిస్టుల కదలికలు ముందుగానే భద్రతా బలగాలకు తెలిసే పరిస్థితి ఏర్పడింది.

## లొంగుబాట్ల వెల్లువ

ఈ ఏడాది ఎన్‌కౌంటర్లతో పాటు లొంగుబాట్లు కూడా రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ప్రభుత్వ పునరావాస ప్యాకేజీలు, అభివృద్ధి అవకాశాల ప్రభావంతో వందలాది మంది మావోయిస్టులు హింసను వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చారు. లొంగిపోయిన నేతలే "పార్టీ సిద్ధాంతాల నుంచి దారి తప్పి కేవలం హింసకే పరిమితమైంది" అని బహిరంగంగా విమర్శించడం ఉద్యమానికి మరింత దెబ్బగా మారింది.

## సంకుచితమైన ప్రభావ ప్రాంతాలు

ఒకప్పుడు దేశవ్యాప్తంగా 100కు పైగా జిల్లాల్లో విస్తరించిన మావోయిస్టు ప్రభావం, 2025 చివరికి కొన్ని చిన్న ప్రాంతాలకు మాత్రమే పరిమితమైంది. అనేక జిల్లాలు అధికారికంగా మావోయిస్టు ప్రభావం నుంచి బయటపడ్డాయి. మొత్తం మీద 2025 సంవత్సరం మావోయిస్టులకు ఒక దురదృష్టకరమైన, పరాజయాలతో నిండిన ఏడాదిగా చరిత్రలో మిగిలిపోతుంది. సాయుధ పోరాటం ద్వారా లక్ష్యాలు సాధించలేమన్న సత్యం మరోసారి రుజువైంది. అభివృద్ధి, ప్రజల మద్దతు, ఆధునిక సాంకేతికతల సమన్వయంతో భద్రతా బలగాలు సాధించిన ఈ విజయం భారత అంతర్గత భద్రతలో ఒక కీలక అధ్యాయంగా నిలవనుంది.

# సానుకూలతలున్నా.. అప్రమత్తతే





దేశీయ స్టాక్ మార్కెట్లలో, సమీప భవిష్యత్తులో సానుకూలతలు కొనసాగొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. భారత్-అమెరికా ఒప్పందం మరింత ఆలస్యమైతే, రూపాయి బలహీనపడొచ్చు. బుధవారం వెలువడే తొలి ముందస్తు జీడీపీ (2025-26) అంచనాల కోసం మదుపర్లు ఎదురు చూస్తున్నారు. 2026లో ఈక్విటీ మదుపర్లకు మెరుగైన ప్రతిఫలాలే కనిపించొచ్చని, అయితే విదేశీ పెట్టుబడుల ప్రవాహంపైనే ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. విదేశీ పోర్టుఫోలియో మదుపర్లు, ఈనెల తొలి 2 రోజుల్లోనే రూ.7,608 కోట్ల విక్రయాలు జరపడం గమనార్హం. గతేడాది తరహాలోనే ఈ ఏడాదిలోనూ నిఫ్టీ-50 లాభాలు ఉండొచ్చని, కార్పొరేట్ ఫలితాలు బాగుంటే, మరింత ప్రతిఫలం లభిస్తుందని ఓ బ్రోకరేజీ అంటోంది. ఈనెల 12న టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్ ఫలితాలు వెల్లడి కానున్నాయి. వివిధ రంగాలపై విశ్లేషకుల అంచనాలు ఇలా..ఆర్థిక ఫలితాలకు ముందు ఈవారం నిఫ్టీ బ్యాంక్ రాణించొచ్చు. దీనికి 59,800-59,500 వద్ద కీలక మద్దతు ఉంది. 60,500-60,700 వద్ద నిరోధం ఎదురుకావొచ్చు. 59,500 దిగువన లాంగ్ పొజిషన్ల నుంచి ట్రేడర్లు బయటకు వచ్చే అవకాశం ఉన్నందున, సెంటిమెంటు బలహీనపడొచ్చు. లోహ కంపెనీల షేర్లు మరిన్ని లాభాలు అందించొచ్చు. కేంద్ర విధానాలు, స్థూల ఆర్థిక అంశాలు కలిసిరావొచ్చు. 'పడినపుడల్లా కొనుగోలు చేయడం' మంచి పద్ధతి అవుతుంది. స్వల్పకాలంలో నిఫ్టీ లోహ సూచీ సానుకూలంగానే కనిపిస్తోంది. ఓవర్‌బాట్ పరిస్థితుల వల్ల తక్కువ శ్రేణిలో కదలికలుండొచ్చు. టెలికాం కంపెనీ వొడాఫోన్ ఐడియా షేరుకు కొంత విక్రయాల ఒత్తిడి ఉండొచ్చు. ఏజీఆర్ బకాయిల విషయంలో లభించిన ఊరట ప్రభావం పెద్దగా కనిపించకపోవచ్చు. రూ.6 లక్ష్యంతో ఈ షేరును విక్రయించొచ్చని ఓ బ్రోకరేజీ చెబుతోంది. భారతీ ఎయిర్‌టెల్‌కు రూ.2,140 వద్ద నిరోధం, రూ.2,000 వద్ద మద్దతు కనిపిస్తోంది. చమురు-గ్యాస్ కంపెనీల షేర్లు సమీప కాలంలో సానుకూల ధోరణిలో చలించొచ్చు. నిఫ్టీ ఆయిల్-గ్యాస్ సూచీకి 12,100-11,950 వద్ద మద్దతు, 12,600-12,700 వద్ద నిరోధం కనిపిస్తోంది. ఫలితాలకు ముందు యంత్రపరికరాల షేర్లు ఒక శ్రేణిలోనే చలించొచ్చు. ప్రధాన కంపెనీలన్నీ బలమైన ఆదాయ వృద్ధిని నమోదు చేయొచ్చు. అయితే ఆర్డర్ల రాక తగ్గడం, షేర్ల అధిక ధరల కారణంగా ఈ రంగ షేర్లకు విక్రయాల ఒత్తిడి ఏర్పడొచ్చు. వాహన కంపెనీల షేర్లు రాణించొచ్చు. రిటెయిల్ గిరాకీ కొనసాగుతుండడం, ఎగుమతులు బాగుండడం ఇందుకు నేపథ్యం. షేర్ల ధరలు అధికంగా ఉన్నా, ఫలితాలు బాగుంటాయన్న అంచనాల మధ్య కాస్త పెరగొచ్చనే భావిస్తున్నారు. కొంత స్తబ్దత తర్వాత విలువలు పుంజుకుంటుండడంతో, ఐటీ షేర్లు లాభాలు అందుకోవచ్చు. ఫెడ్ వడ్డీ రేటు కోతల అనంతరం క్లయింట్ల వ్యయాలు పెరగొచ్చన్న అంచనాలకు తోడు, ఏఐ ఆధారిత సేవలకు గిరాకీ పెరుగుతుండడం కలిసిరావొచ్చు. ఈ నెలలో సిమెంటు ధరలు పెరగొచ్చన్న అంచనాల మధ్య సిమెంటు రంగ షేర్లు మెరవవచ్చు. దక్షణాది రాష్ట్రాల్లో 50 కిలోల బస్తా ధర రూ.20-30 వరకు పెరగొచ్చని హైదరాబాద్‌కు చెందిన ఒక సిమెంటు తయారీ కంపెనీ అంటోంది. ఎఫ్ఎమ్‌సీజీ కంపెనీల షేర్లు నష్టపోవచ్చు. ఈ సూచీ 54,000 - 57,500 స్థిరీకరణ శ్రేణిలో, దిగువ స్థాయి కంటే కిందకు రావడం ఇందుకు నేపథ్యం. సిగరెట్లపై ఎక్సైజ్ సుంకం విధించడంతో ఐటీసీ షేరు 2023 ఫిబ్రవరి తర్వాత అత్యంత కనిష్ఠ స్థాయి(రూ.350.05)కి చేరింది. ప్రభావం చూపే వార్తలు లేనందున ఔషధ కంపెనీల షేర్లు ఒక శ్రేణికి లోబడి ట్రేడవవచ్చు. త్రైమాసిక ఫలితాల కారణంగా రాబోయే వారాల్లో ఎంపిక చేసిన ఫార్మా షేర్లు కాస్త పెరగొచ్చు.

# సంపాదకీయం

## అభివృద్ధి ఫలాలు.. అందరికీ అందాలి

దశాబ్దాల స్వాతంత్ర్య పోరాటం తర్వాత ఆంగ్ల జాతి నుండి ముక్తి పొందిన భారతదేశం నేటికీ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నది. ఆసియా ఖండంలో అత్యంత సిరిసంపదలున్న భారతదేశంలో పరాయి మూకల దౌర్జన్యాలతో, దండయాత్రలతో అపారమైన వనరులు కొల్లగొట్టబడ్డాయి. కులమతాలను రెచ్చగొట్టిన బ్రిటీషు పాలకులు దేశం వదలి పారిపోయినా వారి అవశేష జాడ్యాలు మనల్ని వదలడం లేదు. అవినీతి, పేదరికం, ఉగ్రవాదం, మేధావుల విదేశీవలస మన ప్రగతికి ప్రతిబంధకంగా మారాయి. అన్ని అవరోధాలను దాటుకుంటూ, గమ్యంలో ఎదురయ్యే ముళ్ళపొదలను ఒక్కొక్కటిగా పెకలించుకుంటూ భారత్ అభివృద్ధి వైపు పయనం సాగించడానికి ప్రయత్నం చేస్తున్నది. కులమతాల వైషమ్యాలు, భాషా దురభిమానాలు, ప్రాంతీయతత్వాలు భరత జాతి గుండెను కుదుటపడనీయడం లేదు. శత్రుశేషం పొంచి ఉంది. సరిహద్దు భద్రత ఇంకా ప్రమాదంలోనే ఉంది. అయినా మన త్రివిధ దళాల తెగువ, ధైర్యసాహసాలు మన ప్రశాంత జీవనానికి మార్గం సుగమం చేసాయి. దేశ విభజన భరతమాతకు తీరని వ్యథను మిగిలించగా, బంగ్లా విమోచనం మన దాయాది దేశపు పగను మరింత జ్వలింప చేసింది. ూశ్రీంశీ =ఘుఽ - సభకు సారొస్తేనే సబబు! ూఽజవతీఅంవఎవత్ ఉగ్రవాదాన్ని పెంచి పోషించిన 'పాక్ణ అంతర్జాతీయంగా అభాసుపాలై, ఒంటరిగా మిగిలినా తన దుశ్చర్యలకు పదును పెడుతూనే ఉంది. పహల్గాం దమనకాండ తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తో పాక్ తన ధోరణి మార్చుకుంటుందని ఆశించడం అత్యాశే కాగలదు. ఇటీవలికాలంలో అమెరికా అధ్యక్షుడు భారత్‌పై అక్కసు పెంచుకోవడం, ప్రతీకార సుంకాలతో భారత్‌ను దెబ్బతీయాలని ప్రయత్నించడంతో భారత్ చైనాకు దగ్గరవుతుందన్న సూచనలు కనిపించినా, ఇది ఆచరణ సాధ్యం కాదు. చైనా తన వక్రబుద్ధితో మన ఈశాన్య రాష్ట్రాలను కబళించాలనే 'డేగకన్ను'తో నిరంతరం మనపై ద్వేషాన్ని వెళ్ళగక్కుతున్నది. భద్రతా మండలిలో మన దేశానికి శాశ్వత సభ్యత్వం రాకుండా మోకాలడ్డుతున్నది. పాకిస్తాన్‌కు సమీప భవిష్యత్తులో తీవ్రనష్టం వాటిల్లనున్నా కేవలం మన దేశం మీదున్న గుడ్డి ద్వేషంతో పరాయి దేశాలవెంట పరుగెడుతున్నది. దాయాది దేశం తన కంటిని తానే పొడుచుకోవడానికి సిద్ధమవుతున్నది. బంగ్లాదేశ్ విమోచనంలో మనమెంత సహాయపడినా ఆ దేశం తిరిగి పాక్ విషపరిష్వంగంలో సేద తీరుతున్నది. అయినా భారత్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొని నిలబడగలుగుతున్నది. దేశం విద్య, వైద్య, ఆరోగ్య, శాస్త్ర సాంకేతిక రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధించింది. ఎంతగా దేశం అభివృద్ధిని సాధించినా, అభివృద్ధి ఫలాలు పెరిగిన ప్రజలకు అందడం లేదు. స్వాతంత్ర్యానికి పూర్వం 39 కోట్లున్న భారత జనాభా నేడు 140 కోట్లకు చేరింది. పెరిగిన జనాభాకు సరిపడా ఆహారాన్ని, ఆవాసాన్ని కల్పించడం దేశానికి తలనొప్పిగా మారింది. ూశ్రీంశీ =ఘుఽ - పిపిపి ఉచ్చులో వైద్య కళాశాలలు ఇదే సందర్భంలో దేశానికి వెన్నెముక లాంటి వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురైనది. చదువుకున్న యువత విదేశీ వ్యామోహం వలన 'బ్రెయిన్ డ్రెయిన్ణ సమస్య కొనసాగుతూనే ఉంది. భారతీయ మేధస్సు ఉషస్సులు విదేశాలపై ప్రసరించడంవలన విదేశాలు అభివృద్ధిపథంలో సాగుతున్నాయి. మేధావుల వలసలను ఆపి, వారి మేధస్సుకు తగిన గుర్తింపు నిచ్చే చర్యలు ప్రారంభించకపోతే అది దేశానికే పెనుశాపంలా మారే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. సువిశాలమైన మన దేశంలో ఖనిజసంపదకూ, జలసంపదకూ, మానవ సంపదకూ లోటు లేనే లేదు. అయితే వీటి వినియోగమే సరిగాలేదు. అవినీతి అనే మహమ్మారి భారతీయ సామాజిక వ్యవస్థను అతలాకుతలం చేస్తున్నది. వీటితో పాటు విద్య, వైద్య, ఆరోగ్య రంగాలలో చోటుచేసుకుంటున్న వినాశన కరమైన ధోరణి భావిప్రగతికి గొడ్డలిపెట్టు. వీటిని సరిదిద్దే చర్యలు చేపట్టాలి. భారతదేశంలో వనరులకు కొరత లేదు. అయినా అందరికీ కూడు, గూడు, గుడ్డ, విద్య, ఆరోగ్య వసతులను కల్పించలేకపోతున్నాం. అపారమైన జలసంపద ఉన్నా ఆ జలరాశిని వినియోగంలోకి తేలేకపోతున్నాం. నదుల అనుసంధానమే వృథగా కడలి పాలవుతున్న జలసంపద సద్వినియోగానికి ఏకైక మార్గం. నేటికీ దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది పరిశుభ్రమైన త్రాగునీటికి నోచుకోలేక, రోగాల పాలవుతున్నారు. పారిశుద్ధ్య లోపం కొట్టొచ్చినట్టు కానవస్తుంది. సరైన త్రాగునీటి సదుపాయం లేదు. చాలా పాఠశాలల్లో ఈనాటికీ సరైన మౌలిక సదుపాయాలు, మరుగు దొడ్లు లేకపోవడంతో చాలా మంది బాలికలు చదువుకు దూరమవుతున్నారు. ూశ్రీంశీ =ఘుఽ - ప్రాణాలు తోడేసిన పైపునీళ్లు ూఽజవతీఅంవఎవత్ విద్యా వ్యవస్థను చక్కదిద్దే ముందు పాఠశాలల్లో కనీస సదుపాయాలను మెరుగుపరచాలి. విద్యావంతులు పెరుగుతున్నా, అందరికీ ఉపాధి అవకాశాలు కల్పించలేకపోవడం మన అభివృద్ధికి శరాఘాతం. గతంలో మాదిరిగా మన దేశంలో సాంప్రదాయబద్ధమైన వృత్తులు లేవు. విద్యావంతులంతా ఉద్యోగ వేటలో పడిపోవడం వలన వ్యవసాయం రంగం అనాథలా మారిపోయింది. ప్రపంచమంతా ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొంటున్నా, భారతదేశం ఆర్థిక మాంద్యపు కోరలలో చిక్కకపోవడానికి ప్రధాన కారణం మనది వ్యవసాయిక దేశం కావడమే. ఏనాటికైనా మన దేశాన్ని జీవనాడి వ్యవసాయ రంగమే. శాస్త్ర సాంకేతిక రంగాలతోపాటు వ్యవసాయరంగాన్ని కూడా ఇతోధికంగా ప్రోత్సహించాలి. వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయడం తగదు. రైతన్న బ్రతుకులకు భద్రత కావాలి. వ్యవసాయ రంగంతో పాటు భావిభారతాన్ని సుశోభితం చేసే విద్యారంగాన్ని మెరుగు పరచాలి. మొత్తం విద్యారంగాన్ని ప్రభుత్వమే నడపాలి. ధనిక, పేద అనే తారతమ్యంలేకుండా అందరికీ సమానమైన విద్యావకాశాలు రావాలి. అన్ని స్థాయిల్లోను విద్యను అందరికీ అందుబాటులోకి తేవాలి. ఉచిత విద్యను అందించాలి. భారతదేశం ప్రగతిపథంలో ముందుకు దూసుకుపోవాలంటే అవినీతి జాడ్యం అంతరించాలి. ఇది నా దేశం అనే భావన ప్రతీ ఒక్కరిలో నరనరాన జీర్ణించుకుపోవాలి. శతకోటి దరిద్ర్యాలకు అనంత కోటి ఉపాయాలున్నట్టు దేశంలోని సమస్యలన్నింటికీ మార్గాన్వేషణ చేయాలి. సంకుచిత భావాలు, స్వార్థచింతన కొంత మేరకు కట్టి పెట్టి దేశహితం కోసం పాటుపడాలి.

# నూతన పోలీస్‌స్టేషన్ ఏర్పాటు





**భవనాన్ని పరిశీలించిన వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు**

**అగ్ని ధా ర న్యూస్ చిన్నంబావి మండలం** చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న పోలీస్‌స్టేషన్ భవనాన్ని వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ కృష్ణ. ఎస్సై, నాగరాజు పరిశీలించారు. సొంత భవనాల్లోకి ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భారం తగ్గించేందుకు ప్రభుత్వ చర్యలు. ప్రభుత్వ కార్యాలయాలు ఇకపై అద్దె భవనాల్లో కాకుండా సొంత ప్రభుత్వ భవనాల్లోనే కొనసాగనున్నాయి. అద్దె భవనాల్లో పనిచేస్తున్న కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అద్దె చెల్లింపుల వల్ల ప్రభుత్వంపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు, వినియోగంలో లేని ప్రభుత్వ భవనాలను ఉపయోగంలోకి తీసుకురావడమే ఈ నిర్ణయానికి ప్రధాన లక్ష్యంగా ఉంది. ఈ మేరకు జిల్లాల్లో అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాల పూర్తి వివరాలను పంపించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు. దీంతో జిల్లా యంత్రాంగం సమాచార సేకరణలో నిమగ్నమైంది. ఇప్పటికే పలు కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకి మార్చే అవకాశాలపై అధికారులు సమీక్ష చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న పోలీస్‌స్టేషన్ భవనాన్ని వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వనపర్తి సీఐ కృష్ణ, చిన్నంబావి ఎస్ఐ నాగరాజు, ఆయన వెంట ఉన్నారు. ప్రతిపాదిత పోలీస్‌స్టేషన్ భవనానికి సంబంధించిన వసతులు, అనుకూలతలను అధికారులు పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. చిన్నంబావి నుంచి పోలీస్‌స్టేషన్ భవనం నిర్మించనున్న ప్రదేశానికి ఉన్న దూరం ఎంత అన్న విషయంపై స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా భవనం ఉండాలన్న అంశంపై అధికారులతో చర్చించారు. నూతన పోలీస్‌స్టేషన్ ఏర్పాటుతో పరిసర గ్రామాల్లో శాంతి భద్రతలు మరింత పటిష్టమవుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ లక్ష్మయ్య, ఉప సర్పంచ్ ఎం నరేష్ యాదవ్, ఓబుల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీలో సమావేశం



**అగ్నిధార న్యూస్** కమన్పూర్ సోమవారం పేరపల్లి గ్రామపంచాయతి కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం అనంతరం గ్రామ సర్పంచ్ బొంగోని. సదయ్య ఆధ్వర్యంలో అంగన్వాడి, హెల్త్ సబ్ సెంటర్, ప్రైమరీ స్కూల్ లను తనిఖీ చేసి వివిధ సమస్యలు గుర్తించి,తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి శ్రీ ఉప సర్పంచ్ ఎరుకల.పల్లవి, వార్డ్ సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం, ఏఎన్ఎం, ఆశ వర్కర్, వివోఏ, సిఏ, మహిళా సంఘాల సభ్యులు, పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారులకు అక్షర బ్యాసం చేయించిన సర్పంచ్



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** సోమవారం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ములకలపల్లి మరియు ఆదర్శనగర్ మల్లికార్జున్ నగర్ అంగన్వాడి సెంటర్ లో పోషణ అభియాన్ అక్షరాభ్యాస కార్యక్రమంలో ,జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత సాయి కుమార్ పంచాయతీ కార్యదర్శి అంబటి శంకర్ గారు ఉప సర్పంచ్ గడ్డం రాజ మహేందర్ స్థానిక వార్డు సభ్యులు పులి ప్రవళిక బండి శంకర్, సొప్పరి సంతోష్ కుమార్ అంగన్వా టీచర్ స్వప్న శారద ఆశ వర్కర్ రాజేశ్వరి స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది

## విదేశీ పర్యాటన ముగించుకొని స్వదేశానికి విచ్చేసిన సీఎం.

**టి ఎన్ ఎస్ ఎఫ్. రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, జహీరాబాద్ పార్లమెంట్ కోశాధికారి పట్లోళ్ల మహిపాల్ రెడ్డి.**



**అగ్నిధారన్యూస్** "(సంగా రెడ్డి)' రాయికోడ్ మండల్ విదేశీ పర్యాటన ముగించుకొని స్వదేశానికి తిరిగి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైద్రాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్ నేషనల్ విమానాశ్రయం లో, ఆదివారం నాడు రాత్రి 8: 00 గంటలకు టి ఎన్ ఎస్ ఎఫ్. రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జహీరాబాద్ పార్లమెంట్ కోశాధికారి, పట్లోళ్ల మహిపాల్ రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన శుభాకాంక్షలు తెలిపారు. మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ పరంగా ఎన్ని నామినేటెడ్ పదవులు ఇచ్చినా, కర్చల్ గ్రామంలో గత 30 సంవత్సరాల క్రితం ఐదు పర్యాయాలుగా పెద్దలు టీడీపీ సర్పంచ్ గా పనిచేసిన గాని, తెలంగాణ రాష్ట్రం వేరుకవడంతో, కొంత దూరం ఉండడం వల్ల నేను టీడీపీ పార్టీని ఎన్నడు విడలేదు. కర్చల్ గ్రామంలో, టీడీపీ పార్టీ నుండి మళ్ళీ మొదటి వార్డు మెంబెర్ గా పోటీ చేసి గెలవడం జరిగింది. కర్చల్ గ్రామ ప్రజల ఆశీస్సులతో, నా మొదటి వార్డు మెంబెర్ గా 13 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడంతో, నేను మొదటి వార్డు మెంబెర్ గా గెలిచినా సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహుమతి ఇవ్వడం జరిగింది. ఇక ముందు తెలంగాణ టీడీపీ పార్టీ ఆదేశాలతో, ఎంపీటీసీ జడ్పీటీసీ స్థానాలకు టీడీపీ పార్టీ నుండి నిలబడడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# ఎంపీడీవోను మర్యాద పూర్వకంగా కలిసిన సర్పంచ్ లు

**చిన్నమారు గ్రామ నూతన సర్పంచ్ మద్దూరి శంకర్**
**చిన్నమారు గ్రామ నూతన ఉప సర్పంచ్ పింజరి భాష**



**అగ్నిధారన్యూస్ చిన్నంబావి మండలం** చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారుర్ గ్రామ పంచాయితీ నూతన సర్పంచ్ మద్దూరి శంకర్, ఉప సర్పంచ్ పింజరి భాష, వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కలిసి చిన్నంబావి మండల ఎంపీడీవో సువర్ణ ఆదర్శ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. చిన్నమారుర్ గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా తమ వంతు సహసాకారాలు అందించాలని కోరడం జరిగింది. గ్రామంలోని సమస్యలను వివరించడం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దిలేటి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు శివారెడ్డి, గుండ వెంకటస్వామి, దాడి శివరాం రెడ్డి, వార్డు మెంబర్ కళావతి, గొల్ల మద్దిలేటి, మద్దూరి రాజు, మద్దూరి చిన్న రాముడు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ ను కలిసిన సర్పంచులు

**చిన్నమారు గ్రామ నూతన సర్పంచ్ మద్దూరి శంకర్**
**చిన్నమారు గ్రామ నూతన ఉప సర్పంచ్ పింజరి భాష**



**అగ్నిధారన్యూస్ చిన్నంబావి మండలం** చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారుర్ గ్రామ పంచాయితీ నూతన సర్పంచ్ మద్దూరి శంకర్, ఉప సర్పంచ్ పింజరి భాష, వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కలిసి చిన్నంబావి మండల తహసిల్దారు శ్రీనివాసులు ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. చిన్నమారుర్ గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా తమ వంతు సహసాకారాలు అందించాలని కోరడం జరిగింది. గ్రామంలోని సమస్యలను వివరించడం జరిగింది. తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దిలేటి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు శివారెడ్డి, గుండ వెంకటస్వామి, దాడి శివరాం రెడ్డి, వార్డు మెంబర్ కళావతి, గొల్ల మద్దిలేటి, మద్దూరి రాజు, మద్దూరి చిన్న రాముడు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ పీఠం కైవాసం కావాలి

= కాంగ్రెస్ పాలనను ప్రజాలంతా అస్యహించుకుంటున్నారు.

బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాడమే లక్ష్యంగా గులాబీ సైనికులు పని చేయాలి.

రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్.

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** సోమవారం గోదావరిఖని పట్టణం అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్లో రామగుండం నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అబద్దాలు మెస పూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ని ప్రజలంతా అస్యహించుకుంటున్నారని అన్నారు. రామగుండం నియోజకవర్గం లో గత రెండు సంవత్సరాలుగా కుల్చివేతలు కమీషన్లు ఎమ్మెల్యే కు కాంగ్రెస్ పార్టీ నేతలకు దిన్యచర్యగా మారిందన్నారు. ప్రశ్నీస్తే కేసులు పెట్టడూ వారికి పరిపాటిగా మారిందన్నారు. రామగుండం కార్పోరేషన్ ప్రజలంతా కాంగ్రెస్ మెసాపూరిత పాలనకు చరమగీతం పాడేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో చిరు వ్యాపారులు దుకణాలు కుల్చి వారిని రోడ్డుపారేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందన్నారు. రెండేళ్లలో కూల్చివేతలు, విధ్వంసాలపై ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. రామగుండం నగర పాలక సంస్థలో ఎన్నికల్లో గులాబీ జెండా ఎగిరేసేందుకు సిద్దంకావాలన్నారు. రోజుకో డివిజన్ చొప్పున బస్తీబాట ద్వారా ఇంటింటికీ వెళ్లి ప్రజలను జాగృతం చేయనున్నమని తెలిపారు. రెండేళ్లలో రామగుం దం కార్పొరేషన్లో జరుగుతున్న కూల్చివేతలు, విధ్వంసా లపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతే ఎజెండాగా బీఆర్ఎస్ శ్రేణులు కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రచార హస్త్రంగా మార్చుకోవాలన్నారుఅర్ధరాత్రి కూల్చివేతలు, విధ్వంసాలతో ప్రజల ఆస్తులకు రక్షణ, భద్రత లేకుండా పోయిందన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో కార్పొరేష న్లో జరిగిన అభివృద్ధి, గడపగడపకు సంక్షేమ పథ కాలు, కళ్యాణలక్ష్మీ, సీఎంఆర్ఎఫ్, సిమ్స్ కళాశాల అభి వృద్ధి, ప్రతి డివిజన్కు మెరుగైన రోడ్లు తదితర వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. రామగుండం ఎమ్మెల్యే గా తాము ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేశామని దశాబ్దాల కళ మెడికల్ కళాశాలను గోదావరిఖని తీసుకువచ్చిన తమది బీ.ఆర్.ఎస్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. సోషల్ మీడియా లో బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు మరింత యాక్టివ్ గా ఉండాలని బీ.ఆర్.ఎస్ పార్టీ ని మన నాయకులు కేసీఆర్ కేటీఆర్ ని కించపరిచే విధంగా మాట్లాడిన విడియో లు పెట్టినా వెంటనే స్పందించి తిప్పికోట్టాలని సూచించారు. బీ.ఆర్.ఎస్ పార్టీ కి గెలుపే లక్ష్యంగా మనమందరం పని చేయాలన్నారు. అనంతరం ఇటివల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సన్మానించారు. ఈ కార్యక్రమం లో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మూల విజయ రెడ్డి,కౌశిక హరి ,మిర్యాల రాజి రెడ్డి,పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, నడిపెల్లి మురళీధర్ రావు, గోపు అయులయ్య యాదవ్, మాజీ జడ్పీటీసి అముల నారాయణ,మాజీ కార్పోరేటర్లు పాముకుంట్ల భాస్కర్ ,బోడ్డు రవీందర్ ,కల్వచర్ల కృష్ణ వేణీ, బాదే అంజలి,మందలకిషన్ రెడ్డి,కుమ్మరి శ్రీనివాస్, గాధం విజయ, తోట వేణు, మేకల సమ్మయ్య యాదవ్, చెలకలపల్లి శ్రీనివాస్ ,మేడి సదానందం, కౌటం బాబు, కాల్వ శ్రీనివాస్, జె.వి రాజు, ముదాం శ్రీనివాస్ ,రవీందర్ ,బోడ్డుపల్లి శ్రీనివాస్ కోల సంతోష్ గౌడ్ సర్పంచ్ అముల పెద్ద శ్రీనివాస్ ఉప సర్పంచ్ కరవేద స్రవంతి శ్రీనివాస్ రెడ్డి మేతుకు దేవరాజ్ దొమ్మేటి వాసు బుర్రి వెంకటేష్ ముద్దసాని సంధ్యా రెడ్డి నూతి తిరుపతి ఆర్శనపల్లి శ్రీనివాస్ నీరటీ శ్రీనివాస్ గుంపుల లక్ష్మి శంకర్ గౌడ్ జక్కుల తిరుపతి సింహచలం రత్నాకర్ రాకం వేణు తోకల రమేష్ చల్లా రవీందర్ రెడ్డి పిల్లి రమేశ్ కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి కోడి రామకృష్ణ సట్టు శ్రీనివాస్ జిట్టవేన ప్రశాంత్ యాసర్ల తిమెతి ఇరుగురాళ్ల శ్రావన్ పల్లే శ్రీనివాస్ గుర్రం పద్మ రమ్య సూజాత తదితరులు

## సర్పంచ్ కు సన్మానం



**అగ్నిధారన్యూస్ చిన్నంబావి మండలం** చిన్నంబావి మండల పరిధిలోని పెద్దదగడ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ భాస్కర్ యాదవ్ అంగన్వాడీ సెంటర్ ను పరిశీలించాడు. మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం అంగన్వాడి సెంటర్లోనే పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం పై గర్భిణీలకు బాలింతలకు ఇస్తున్న ఆహారంపై అడిగి వివరాలు తెలుసుకున్నారు అంగన్వాడి సెంటర్ లోని మరియు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆ సమస్యను తక్షణమే అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిశీలించి పరిష్కారం చేసే దిశగా ముందుకు తీసుకు వెళ్తామని ఈ సందర్భంగా తెలియజేశారు అంగన్వాడి టీచర్లు గ్రామ నూతన సర్పంచును నూతన మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ భాస్కర్ యాదవ్ గ్రామస్తులు నరసింహ యాదవ్ మేకల నరేష్ యాదవ్ రాజబాబు గ్రామంలోని గర్భిణీ స్త్రీలు.ఆశ వర్కర్లు. అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## శివ భక్తులకు దీక్ష వస్త్రాల అందజేత

**వస్త్రాలను అందచేసిన దాత చన్నమోని మహేష్ యాదవ్**



**అగ్నిధార న్యూస్ చిన్నంబావి మండలం** చిన్నంబావి మండల పరిధిలోని పెద్దదగడ గ్రామంలో శివ దీక్ష చేసే శివ భక్తులకు వస్త్రాలను గ్రామానికి చెందిన చనమోని మహేష్ యాదవ్ అందజేశారు. గ్రామానికి చెందిన 30 మంది శివ భక్తులు శివదీక్ష చేపట్టిన సందర్భంగా వారికి దీక్ష వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శివ భక్తులు వస్త్రాలను అందించిన మహేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో హిందూ ధర్మం, హైందవ ధర్మం, సనాతన ధర్మం కోసం పాటు పడడమే కాక దైవం పై ప్రజల్లో భక్తి పెరగాలని ఉద్దేశంతో ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు ఈ సందర్భంగా మహేష్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ భక్తులు బిచ్చలయ్య, గోదా వెంకటేశ్వర్లు, యుగంధర్ గౌడ్, సహదేవుడు, కృష్ణయ్య తదితర శివ భక్తులు పాల్గొన్నారు.

## గుంటూరు వేదికపై రొంపికుంట కవికి ఘన సత్కారం



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** గుంటూరులో ఆంధ్ర సారస్వ త పరిషత్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఆంధ్ర మేవ జయతే కార్యక్రమంలో శ్రీ జాషువా మరియు కరుణశ్రీ వేదికపై 'తెలుగుతల్లికి సహస్ర కవితా నీరాజనం కవి సమ్మేళనంలొ 'నాన్నంటే' అనే కవితా గానం చేయడం జరిగిందని కవి మల్లయ్య మహర్షి తెలిపారు.మూడో ప్రపంచ తెలుగు మహాసభలు 2026 జనవరి 4, వ తేదీ ఆదివారం శ్రీ సత్యసాయి స్పిరిచువల్ ప్రాంగణం ఏటు కూరి హైవే సమీపంలోని గుంటూరులో జరిగిన ఈ మహాసభలలో కమా న్ పూర్ మండల రొంపికుంట గ్రామా నికి చెందిన కూచన మల్లయ్య మహర్షి కవిసమ్మేళ నంలో పాల్గొన్నందున కార్యక్రమ నిర్వా హకులు శాలువకప్పి , ఆంధ్ర మేవా జయతే మెడల్ మెడలో వేసి ప్రసంశ పత్రం యిచ్చిఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ఈ మహాసభలకు వివిధ రాష్ట్రాల నుండి సుమారు 1000 మంది కవులు, కవయిత్రులు పాల్గొన్నట్టు తెలిసింది.

## గ్రామంలో త్రాగు నీటి సమస్యకు పరిష్కారం

**మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామపంచాయతీ లోని మూడవ వార్డులో మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ, ఉపసర్పంచ్ గుమ్మడి రాజు తో కలసి భూమి పూజ చేయడం జరిగింది. మాజీ సర్పంచ్ బండి రఘుపతి సహకారంతో మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ట్యాంక్ లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.గ్రామ అభివృద్ధికి దాతల సహాయ, సహకారాలు ఉండాలని సర్పంచ్ లక్ష్మమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వంకూరి శ్రీరామ్, అల్వాల్ రెడ్డి, చినుకుంట్ల రాజు ,మేడముని రాజు, శారద, అంజమ్మ, మరియు సెక్రటరీ యాదగిరి, తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్, గ్రామ నాయకులు వెంకట్రాజిరెడ్డి రామచంద్ర రెడ్డి.చెన్న కేశవులు నరసింహ, స్వామి యాదమ్మ, శివ సాయినాథ్, అలివేల , చెన్నయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తనే పార్టీకి సుప్రీం

- తప్పు చేస్తే నిలదీసేది నికార్సైన కార్యకర్తనే
- నాడు పదేళ్లు నేడు రెండేళ్లలో ఏం చేయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- ఎప్పుడు పైసలే గెలుస్తాయంటే మనం పోటీ చేయడమెందుకు.
- కమాన్‌పూర్‌లో నాయకత్వం మరింత పటిష్టంగా పనిచేయాలి.
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** ఎప్పటికైనా కార్యకర్తనే పార్టీకి సుప్రీం అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం కమాన్‌పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు కార్యకర్తలంటే నాయకులు భయపడేవారని, కానీ ఈనాడు కార్యకర్తలే భయపడే స్థాయికి వచ్చిందని, గెలిచే వరకు మాత్రమే ఆదరించి ఆ తర్వాత మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. వంద మందిలో పదిమంది తప్పు చేసే వారు ఉంటారని, అలాంటి వారిని మిగిలిన తొంబై మంది కంట్రోల్ చేయాలే కానీ అలా జరుగడం లేదన్నారు. కానీ నిక్కాస్సైన కార్యకర్త మాత్రం మా నాయకుడు నిలబడాలే మా పార్టీ నిలబడాలని ప్రశ్నిస్తాడని ఆయన అన్నారు. అయితే మంథని నియోజకవర్గంలోమాత్రం ఏండ్ల తరబడి జెండా మోస్తూ పార్టీ కోసం పని చేస్తూ వెంట తిరిగే నాయకులకు పదవులు రావాలని దుద్దిళ్ల శ్రీధర్ కోరుకోడని అన్నారు. మంథని ఎమ్మెల్యే మంత్రిగా అయిన తర్వాత మొదటి సారి మంథనిలో జరిగిన ర్యాలీలో మాట్లాడిన తీరు ఇందుకు నిదర్శనమన్నారు. ఈసారి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్కరే పోటీలో ఉండాలని, ప్రతి ఊరిలో తాము చెప్పిన వారినే గెలిపించుకోవాలని అన్నాడని, గతంలో గ్రామాల్లో ఇద్దరు ముగ్గురు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీ పడితే బీఆర్ఎస్ అభ్యర్థులు సర్పంచ్‌లుగా గెలిచారని, ఈసారి అలా జరుగకూడదంటూ చెప్పితే అందరూ సంతోషపడుతూ చప్పట్లు కొట్టారన్నారు. కానీ మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఏ గ్రామాల్లోనైనా ఒక్కరినే నిలబెట్టారా అని ఆయన ప్రశ్నించారు. అంటే తమ వెంట తిరిగే నాయకులకు పదవి రావడం ఇష్టం లేదనేది తేటతెల్లమైందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్ తన సొంత ఊరిలో ఏకగ్రీవం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పోటీ పడి లక్షల్లో ఖర్చు చేసి ఓడిపోయారని ఆయన వాపోయారు. అయితే ప్రతీ సారి పైసలు పెడితేనే గెలుస్తారని అనుకోవడం అవివేకమని, అలా అయితే ఇక మనలాంటోళ్లు పోటీ చేయడం ఎందుకనిప్రశ్నించారు.

మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుకు వేయి ఇచ్చి పది నుంచి యాభై లక్షలు ఇచ్చి లీడర్లు కొన్నారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుకు ఐదు వేలు కూడా ఇచ్చే అవకాశం ఉందన్నారు. అధికారంలో లేనప్పుడే వంద కోట్లు పెట్టిన మంథని ఎమ్మెల్యే ఇప్పుడు హైదరాబాద్‌లో నాలుగు ఆఫీసులు పెట్టిదోపిడి చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో పైసలు గెలుస్తామని అనుకుంటే ఎమ్మెల్యేగా పోటీ చేయడం దేనికన్నారు. కమాన్‌పూర్ మండలం ఒకప్పుడు బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉండేదని, కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితులు కనిపించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, మంథని ఎమ్మెల్యే రెండేళ్ల కాలంలో మండలానికి ఏం అభివృద్ధి చేశారని ఆలోచన చేయాలన్నారు. 2009 నుంచి 2014 వరకు మంథని ఎమ్మెల్యే మంత్రిగా ఉండి మండల అభివృద్ధికి తట్టెడు మట్టి పోయలేదన్నారు. కానీ తాను పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక అభివృద్ధి పనులు చేశామని, ఆదివరహస్వామి దేవాలయాన్ని ఎండోమెంట్‌లో చేర్చడం మొదలు చుట్టూ రహదారి నిర్మాణం చేశామని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇక్కడి నాయకత్వం మరింత పటిష్టంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో సమన్వయంతో కలిసి కట్టుగా మండల పార్టీ అధ్యక్షుడిగా పని చేసిన తాటికొండ శంకర్‌నే మళ్లీ మండల పార్టీ అధ్యక్షుడిగా కొనసాగిస్తామని తెలిపారు. ఇప్పటికైనా నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో పైసలే పని చేస్తాయనే ఆలోచన చేయకుండా ప్రజల వెంట ఉండాలని, వారిలో మార్పు తీసుకురావాలని ఆయన ఈసందర్బంగా పిలుపునిచ్చారు.

# వెల్జాల్ శ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి సహాకారం

### ఆలయ అభివృద్ధికి పది లక్షల రూపాయలు విరాళం
### మొదటి విడత ఆలయ కమిటీ సభ్యులకు 5 లక్షల చెక్ అందజేత
### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవాలయాన్ని సందర్శించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొని,స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది, అనంతర స్వామి వారి ఆలయ అభివృద్ధికి ప్రకటించిన రూ.10 లక్షలలో భాగంగా, మొదటి విడతగా రూ.5 లక్షల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అధికారికంగా అందజేయడం జరిగింది, మిగతా 5 లక్షల రూపాయలను బ్రహ్మోత్సవాల సందర్భంగా అందిస్తామని తెలిపారు,ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆలయాల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, ఆలయాల అభివృద్ధి చేయడం మన అందరి బాధ్యత అని అన్నారు, ఆలయాల అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మిక పెరిగి ప్రజల్లో భక్తి భావం పెరిగి,శాంతి సమతుల్యత వెల్లువిరుస్తాయని పేర్కొన్నారు ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని, భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో, ఆలయ ధర్మ కర్త శ్రీనివాస మూర్తి, మాజీ ఉప సర్పంచ్ అజీజ్, స్థానిక నాయకులు వెంకట్ రెడ్డి,అంబాజీ, నరసింహ, అంజయ్య గౌడ్, మల్లేష్, రాజు, రవి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గచ్చుబావి పునర్నిర్మాణానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది

### శివునికి ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి







**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని పురాతన గచ్చుబావి శివాలయం మరియు కోనేరును స్థానిక నాయకులతో కలిసి సందర్శించిన. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా శిథిలావస్థ నుండి ప్రస్తుతం గొప్ప సంకల్పంతో కూడిన పునరుద్ధరణ పనులతో కొత్త రూపాన్ని సంతరించుకుని తరతరాల భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలిస్తున్న శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ గత 50 రోజులుగా గచ్చుబావి శివాలయంలో జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలిస్తున్నామని,నన్ను ఈ మహత్తర కార్యంలో భాగస్వామ్యం చేస్తున్న అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ,ఆలయం మరియు కోనేరు అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు,పురాతన దేవాలయాల సంరక్షణతో పాటు ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని కల్వకుర్తి గచ్చుబావి శివాలయాన్ని గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేలా అందరం కృషి చేద్దా మని తెలుపుతూ,గత 50 రోజులుగా స్వామి సేవలో భాగంగా గచ్చుబావి శివాలయ పునరుద్ధరణ పనులకు ముందుకు వస్తున్న కల్వకుర్తి ప్రజలకు మరియు యువతకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు,వారి సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు. ఆలయాన్ని సందర్శించి, పునరుద్ధరణ పనులను తన గొప్ప సహకారాన్ని అందించడానికి ముందుకు వచ్చిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ని, శాలువాతో సత్కరించి,ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,గచ్చుబావి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు స్థానిక నాయకులు, యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ముస్త్యాల యువత.!

మానవసేవే మాధవసేవా.

**అగ్నిధార న్యూస్ 8ఇంక్లైన్/** కాలనీ గోదావరిఖని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో ఇటీవల చనిపోయిన గోసిక సురేష్ కుటుంబాన్ని ముస్త్యాల గ్రామ యువత పరామర్శించి వారికి ఆర్థిక సహాయం కింద 35వేల రూపాయలను అందజేశారు. ఆలా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని సంకల్పంతో నేనున్నానని ముందుకొచ్చిన యువ డైనమిక్ లీడర్ కొమిరినేని మనోహర్ రావు తను ముస్త్యాల చేయూత అనే ఒక గ్రూపు తయారు చేసి గ్రూప్ సభ్యులందరి సహకారంతో మా వంతుగా బాధిత కుటుంబానికి 35వేల రూపాయలు అందజేశామని ఈ కార్యక్రమానికి సహకారం అందించిన ముస్త్యాల గ్రామ చేయూత గ్రూప్ సభ్యులందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జంబోజ రాజేందర్,బెల్లంకొండ కనకయ్య, సిద్ధ శేఖర్, సుందిళ్ళ కృష్ణ, బెల్లంకొండ ప్రసాద్, బొంతల శ్రావణ్, జక్కుల రక్షిత్, కాల్వల సాయి, ఉదురుకోట కుమార్, గుర్రం మహేష్, మెరుగు మల్లేష్,బుపెల్లి ప్రేమ్,కోమిరినేని సాయి,ఎల్లోల మల్లేష్,జనగాం అనిల్ రమేష్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## సుంకిరెడ్డిని సన్మానించిన గౌడ సంఘ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు ఐక్యత పౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నీ సన్మానించారు. కల్వకుర్తి పట్టణంలోని ఐక్యత పౌండేషన్ కార్యాలయంలో అయనను మర్యాద పూర్వకంగా కలిసిన గౌడ సంఘం నాయకులు శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం తాలూకా ఉపాధ్యక్షుడు నాగరాజుగౌడ్, మాజీ ఎంపీటీసీ నీరటి రాములు, గౌడ సంఘం గ్రామ అధ్యక్షులు అల్లాజి గౌడ్, నాయకులు అంజయ్య గౌడు, మల్లేష్ గౌడ్, అశోక్ గౌడ్, దశరథం గౌడ్, నరసింహ గౌడ్, వెంకటయ్య గౌడ్ , బాల్ రాజ్ గౌడ్ ,జంగయ్య గౌడ్ చిట్టి లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి చేయూత

**దేవాలయ నిర్మాణానికి 45 వేల రూపాయలు అందజేత**

**ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**తలకొండపల్లి మండలం గడ్డమిది తండా గ్రామ పంచాయితీ పరిధిలో వున్నా అర్లకుంట తండా లో నూతనశీగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి తండా ప్రజల కోరిక మేరకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 45000 రూపాయలు అందజేసిన తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా ఇద్దరు కుమారులు పెద్ద అబ్బాయి డాక్టర్ అఖిల్, చిన్న అబ్బాయి డాక్టర్ అనిల్ 45000 వేల రూపాయల చెక్కును ఆర్లకుంట మాజీ సర్పంచ్ ఈశ్వర్ నాయక్ కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భీమ్లాల్ దశరథ నాయక్ శ్రీరామ్ కిషోర్ నాయక్ రాజు నాయక్

## రమేష్ గుప్త నీ పరామర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణానికి చెందిన లైన్స్ క్లబ్ రమేష్ గుప్త కుమారుడు గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి పట్టణంలో రమేష్ గుప్త నివాసానికి చేరుకొని రమేష్ గుప్తా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఇలాంటి సమయంలో మనోధైర్యంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో.లయన్స్ క్లబ్ కల్వకుర్తి ప్రెసిడెంట్ శ్రీధర్ గుప్త తో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు యూసఫ్ బాబా,శ్రీపతి, శేఖర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నంచర్ల గ్రామంలో తగలబడ్డ ఇల్లు తప్పిన అగ్ని ప్రమాదం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామంలో ఈ రోజు ఉదయం వడ్డే నర్సింలు ఇంట్లో దీపం వల్ల మంటలు చిల్లరేగాయి కుటుంబ సభ్యులు బయటకు వెళ్లిన సమయంలో గోడ పగుళ్ల నుంచి పొగ రావడం గమనించిన గ్రామస్తులు ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ సుంకిరెడ్డి గావిత్రమ్మ వెంటనే స్పందించి గ్రామపంచాయితీ సిబ్బందికి మరియు మండల రెవిన్యూ అధికారులకు పోలీసులకు సమాచారం ఇచ్చారు గ్రామపంచాయతీ సిబ్బంది కేశవులు పోలీసులు నజీర్ సహదేవ్ వెంటనే స్పందించి మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది వడ్డే నర్సింలు నా ఇల్లు కాలిపోయింది నాపై దయుంచి ప్రభుత్వం నా కుటుంబానికి ఆదుకోవాలని కోరారు కాలిపోయిన ఇంటిని పరిశీలించిన రెవెన్యూ సిబ్బంది వార్డు మెంబర్ చిన్నా రెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులు వీరజీ,గ్రామ యువజన నాయకులు అశోక్, భూగ్గొజీ సందర్శించడం జరిగింది

## రామగుండంలో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్

**9, 32, 33, 34, 35 డివిజన్లలో పరిశుభ్రత చర్యలు**

**పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ**

**అగ్ని ధార న్యూస్, ( రామగుండం):** రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం 9, 32, 33, 34, 35 డివిజన్లలో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగ భూషణం, సంపత్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య పనుల పురోగతిని పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. చెత్త తొలగింపు, డ్రైనేజీ శుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో పారిశుద్ధ్య జవాన్లు, మెప్మా సిబ్బంది పాల్గొని పరిశుభ్రత పనులను చేపట్టారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఇలాంటి ప్రత్యేక చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## మాల సంఘం మాజీ అధ్యక్షుడికి ఘన సన్మానం

**ఇద్దులాపూర్ గ్రామంలో శాలువాతో సత్కారం**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** కాల్వశ్రీరాంపూర్ మండలం ఇద్దులాపూర్ గ్రామంలో మాల సంఘం మాజీ అధ్యక్షుడు కూతురు రాజేందర్ను గ్రామ మాల సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంలో రాజేందర్ మాట్లాడుతూ మాల సంఘం అభివృద్ధి, సామాజిక న్యాయం, సంఘ ఐక్యత కోసం తన పదవీకాలంలో నిరంతరం కృషి చేసినట్లు, మరియు సంఘ సభ్యుల సహకారం వల్లనే ఈ గౌరవం దక్కిందని గుర్తుచేశారు. భవిష్యత్తులో కూడా మాల సమాజ హక్కుల సాధన కోసం అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి లత అశోక్, మాల సంఘం అధ్యక్షుడు పనికెల్ ప్రదీప్, ఉపాధ్యక్షులు కంది రాము, మాల సంఘం నాయకులు చీదురు నరేందర్, పనికెల్ లాలయ్య, పనికెల్ రాజు, పనికెల్ కనుకయ్య, మామిడి రమేశ్, సభ్యులు దార రవి, దార సదానందం, దార మధు, కూతురు కిరణ్, మామిడి సదయ్య, మామిడి గణపతి, పనికెల్ కరుణాకర్, కంది లక్ష్మన్, కట్ల అనిల్, రౌతు బబ్బులు, ఔశోద్ రాజేష్, కూతురు అభిలాష్, విజయ్ కుమార్, పనికెల్ అక్షయ్ తదితరులు పాల్గొని రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఓసిపి5లో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ

**సింగరేణి పరిరక్షణకు ఏఐటియుసి కృషి**

**: ఏఐటీయూసీ నాయకులు**



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** సింగరేణి ఆర్జీవన్ ఏరియా పరిధిలోని ఓసిపి5లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో 2026 నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్ మాట్లాడుతూ ప్రాజెక్టులో పనిచేస్తున్న అధికారులు, కార్మికులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సంస్థ పరిరక్షణతో పాటు కార్మికుల హక్కుల సాధన, సంక్షేమమే ఏఐటియుసి ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటియుసి ఆర్జీవన్ బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల కార్మిక వర్గానికి నష్టం వాటిల్లే అవకాశముందని తెలిపారు. సింగరేణికి కొత్త బొగ్గు గనుల కేటాయింపులో కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందని, ఉన్న గనుల కొనసాగింపుపై కూడా అనిశ్చితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి పరిరక్షణ కోసం అవసరమైన పోరాటాలకు ఏఐటియుసి ముందుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ప్రాజెక్టు నాయకులు చీకటి అంజయ్య, చంద తిరుపతి, భక్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటికబట్టీల అనుమతులు రద్దు చేయాలి

**కాలుష్యం నుండి కాపాడండి ...**

**రంగాపూర్ గ్రామ సభలో ప్రజల వినతి...**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి మండలంలోని రంగాపూర్ గ్రామంలో సోమవారం జరిగిన గ్రామ సభలో గత పాలక వర్గంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని గ్రామస్థులు పంచాయతీ కార్యదర్శి సదయ్య, సర్పంచ్ గంట రమేష్ తో, పాటు కొత్త పాలక వర్గానికి వినతి పత్రం అందించారు. గ్రామ శివారులో విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన ఇటుక బట్టీల కాలుష్యం వలన ప్రజలు అనారోగ్యానికి గురివుతున్నారని, దుమ్ము ధూళితో రైతులకు పంటనష్టం జరుగుతుంది అని, గీత కార్మికులు ఉపాధిని కోల్పోతున్నారని, రోడ్డు ప్రమాదాలు జూరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం దృశ్య నూతన పంచాయతీ పాలక వర్గం గతం లో ఇచ్చిన గ్రామ పంచాయతీ అనుమతులు రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో రంగాపూర్ మాజీ ఎం పి టి సి గంట సదయ్య, మాజీ ఉపసర్పంచ్ కొయ్యడ సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డుపల్లి అశోకు, రావుఫ్ అహెమద్ తో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**కరీంనగర్ :** ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 299 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 68, హౌసింగ్ శాఖకు సంబంధించి 43 దరఖాస్తులు వచ్చాయి.

## మంత్రిని కలిసిన మాజీ మంత్రి మోత్కుపల్లి

**మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్ని.**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** ఉమ్మడి రాష్ట్ర మాజీమంత్రి మోత్కుపల్లి నరసింహులు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఆయన అధికారిక నివాసంలో మాదిగశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్ని కలిశారు. ఈ సందర్భంగా మాదిగ ప్రొఫెసర్లు, ఓ.యూ ఉద్యమకారులు , వివిధ సంఘాల ప్రతినిధులు మాదిగ ప్రతినిధుల బృందం మంత్రికి శాలువ, పూల బొకేతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలో మాదిగల పరిస్థితులపై చర్చించి, అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు పరిచేలా చూడాలని మంత్రి అడ్లూరిని బొంకూరి సురేందర్ సన్నీ కోరారు. అసెంబ్లి ఎన్నికల్లో చేవెళ్ల భారీ బహిరంగ సభలో చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు, ఎస్ సీలకు 18 శాతం రిజర్వేషన్లు, ప్రత్యేక కార్పొరేషన్లు, ఇలా దళిత సమాజానికి ఇచ్చిన హామీల ను వెంటనే అమలు పరిచేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి వెంటనే అమలు చేయాలని కోరినట్లు. ఇలా చేస్తే రాష్ట్రంలోని దళిత కుటుంబాలు అభివృద్ధిలోకి వచ్చి ఆర్థికంగా రాజకీయంగా, సామాజికంగా ఎదుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘాల సీనియర్ నాయకులు, ప్రొఫెసర్లు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్నేహితుని అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:** గండీడ్ మండల కేంద్రానికి చెందిన మోర కేశవులు అకాల మరణం చెందడంతో ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పదో తరగతి స్నేహితులు, స్నేహితుని అంత్యక్రియల కోసం అందరూ కలిసి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# 44వ డివిజన్ అభివృద్ధే లక్ష్యం

## స్వతంత్ర అభ్యర్థి పోయిలా సతీష్



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** సేవే ధ్యేయంగా, ప్రజలే శక్తిగా ముందుకు సాగుతున్న నాయకుడు పోయిలా సతీష్ అని స్థానికులు పేర్కొన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్ తనకు రాజకీయ వేదిక కాదు.. ఒక కుటుంబమని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలవడమే తన జీవన విధానమని 44వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి పోయిలా సతీష్ స్పష్టం చేశారు. మాటలకే పరిమితం కాకుండా చేతలతో చూపించే సేవే తన రాజకీయ పునాదని పేర్కొన్న ఆయన.. డివిజన్‌లో నెలకొన్న తాగునీటి సమస్యలు, డ్రైనేజీ అస్తవ్యస్తత, రోడ్ల దుస్థితి, పారిశుధ్య లోపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. అభివృద్ధి పేరుతో ఫైళ్లలోనే కాదు.. ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు రావాలన్నదే తన లక్ష్యమని అన్నారు. మహిళలకు భద్రత, యువతకు అవకాశాలు, వృద్ధులకు గౌరవం, పేద కుటుంబాలకు అండగా నిలవడమే తన రాజకీయ కర్తవ్యమని స్పష్టం చేశారు. డివిజన్‌లో ఏ సమస్య తలెత్తినా కార్యాలయాల్లో కూర్చోకుండా, నేరుగా ప్రజల దగ్గరకు వెళ్లి సమస్యను విని, పరిష్కారం చూపే విధంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 44వ డివిజన్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నట్లు ప్రకటించిన పోయిలా సతీష్.. పార్టీల గుర్తులకన్నా ప్రజల నమ్మకమే తన అసలైన బలమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో విజయం సాధించి, డివిజన్ అభివృద్ధికి నిజాయితీగా పని చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## తిరుపతి వెంకటేశ్వర స్వామినీ దర్శించుకున్న యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భరత్ గౌడ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్, ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు వెల్దండ మండల ప్రజలు ఆరోగ్యంతో తో పాటు పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరడం జరిగింది. కార్యక్రమంలో ,మట్ట సతీష్ గౌడ్, మట్ట అనిల్, కొమ్మగోని శరత్ పాల్గొనడం జరిగింది.

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని పెద్దూర్ తండా గ్రామానికి చెందిన కేతావత్ పట్టి అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయము అందజేశారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ కేతావత్ శ్రీను నాయక్ 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీటీసీ మూడవత్ రఘు నాయక్, గ్రామ సర్పంచ్ కేతావత్ శ్రీను నాయక్ పడకల్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ సక్రి కిషన్ నాయక్,మాజీ వార్డ్ సభ్యులు రవి,పుల్యా, మాజీ ఉప సర్పంచ్ దేవి నరేష్ నాయక్ గ్రామ పెద్దలు పొమ్య నాయక్,కేతావత్ టిక్యా నాయక్, బాషా నాయక్, రమేష్ నాయక్, సభవత్ గోపాల్ నాయక్ మూడవత్ దమ్లా నాయక్, మూడవత్ భీమా నాయక్, గ్రామ నాయకులు కలిసి కుటుంబ సభ్యులకు అందజేశారు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మహమ్మదాబాద్ గ్రామంలో అవగాహన



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/ గండీడ్:** మహమ్మదాబాద్ లో "రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం "మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా, రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం సోమవారం సాయంత్రం 06:00 గంటలకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, అధిక వేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండాలని విద్యార్థులు, ప్రజలకు పోలీస్ వారు సూచించారు. ప్రతి ఒక్కరి జీవితం అమూల్యమైనదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా మన జీవితాన్ని మాత్రమే కాకుండా ఇతరుల జీవితాలను కూడా రక్షించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ, అశ్వ, రవి సాగర్, వీరేందర్, పాల్గొన్నారు

## కొంరెడ్డిపల్లి యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి:



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:** కొంరెడ్డిపల్లి ప్రీమియర్ లీగ్ సీజన్-4 (కేపీఎల్) క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభోత్సవం చేసిన కొంరెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని,అందరూ స్నేహ భావంతో, ఐకమత్యంతో ఎటువంటి సమస్యలు లేకుండా టోర్నమెంట్ ను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. క్రీడాకారుల మధ్య స్నేహ భావం కూడా పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలేకడి వెంకటయ్య, ఆంజనేయులు, రాజు, యువ నాయకులు టైగర్ రవీందర్, గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి నర్సరీ లో ఏఐటియుసి నూతన క్యాలెండర్ ల ఆవిష్కరణ

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ దగ్గర లో ఉన్న నర్సరీ లో పని చేస్తున్న కార్మికుల చే సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నర్సరీ లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం అమలు తో పాటు సౌకర్యాలు కల్పించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో నర్సరీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# లైన్ క్లియర్.. సాయిపల్లవి హిందీ డెబ్యూ సినిమా రిలీజ్‌పై

మూవీ లవర్స్‌కు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ సాయిపల్లవి. ఈ కోలీవుడ్ అమ్మడు తెలుగు, తమిళం, మలయాళంలో సినిమాలు చేస్తూ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. ఇక హిందీలో కూడా సాయిపల్లవి తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అవుతుందని తెలిసిందే. బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ నటిస్తోన్న మేరే రహో సినిమాలో సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని 2025లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేశారు మేకర్స్. తాజాగా కొత్త రిలీజ్ డేట్ ఫైనల్ చేశారన్న వార్త బయటకు వచ్చింది. లేటెస్ట్ టాక్ ప్రకారం మేరే రహో చిత్రాన్ని జులై రెండో వారంలో విడుదల చేయబోతున్నారట. రిలీజ్ డేట్‌పై మేకర్స్ రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారని బీటౌన్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి సాయిపల్లవి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హిందీ డెబ్యూ మూవీ ఈ ఏడాది సెకండాఫ్‌లో థియేటర్లలో సందడి చేయనుందన్న వార్తను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు అభిమానులు, మూవీ లవర్స్. 2025లో తండేల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది సాయిపల్లవి. ఈ భామ ఖాతాలో మరో మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ రామాయణ ఉంది. ఈ మూవీ రెండు పార్టులుగా రాబోతుంది. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న మేరే రహో మూవీని సునీల్ పాండే డైరెక్ట్ చేస్తున్నాడు.



# మృణాళ్ ఠాకూర్‌ను హైదరాబాద్ పిలుస్తోందట.. ఇంతకీ ఎందుకో తెలుసా మరి?

టాలీవుడ్ హీరో అడివిశేష్ మృణాల్ ఠాకూర్ కాంబినేషన్‌లో డెకాయిట్ సినిమా వస్తోన్న విషయం తెలిసిందే. షనీల్ డియో కథనందిస్తూ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. మేకర్స్ ఫైనల్‌గా ఈ మూవీని ఉగాది కానుకగా మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. తాజాగా ఈ సినిమా షూటింగ్ గురించి క్రేజీ అప్‌డేట్ షేర్ చేసింది మృణాళ్ ఠాకూర్. డెకాయిట్ ఫైనల్ షెడ్యూల్ పూర్తి చేసేందుకు తాను హైదరాబాద్‌కు వెళ్తున్నానని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ఈ పోర్షన్‌తో మృణాళ్ ఠాకూర్‌కు సంబంధించిన పార్ట్ పూర్తి కానుంది. హైదరాబాద్ పిలుస్తోంది.. అంటూ మృణాళ్ ఠాకూర్ షేర్ చేసిన ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ప్రకాశ్ రాజ్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. డెకాయిట్ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తుండగా.. సునీల్ నారంగ్ కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. అడివిశేష్ హీరోగా నటించిన క్షణం, గూఢచారి చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేసిన షనీల్ డియో ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌పై సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది.



# 'వారణాసి' రిలీజ్ డేట్ ఫిక్స్ .. అంతర్జాతీయ వేదికపై అరుదైన రికార్డు దిశగా..

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ వరల్డ్ అడ్వెంచర్ ప్రాజెక్ట్ 'వారణాసి' పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. భారతీయ సినిమా స్థాయిని మరో మెట్టు ఎక్కించబోయే ఈ చిత్రం కోసం సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే 2027 సమ్మర్‌లో విడుదల చేస్తామని రాజమౌళి అధికారికంగా వెల్లడించగా, తాజాగా ఈ మూవీకి సంబంధించి రిలీజ్ డేట్ దాదాపుగా ఖరారైనట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం 2027 ఏప్రిల్ 9న 'వారణాసి'ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. శ్రీరామ నవమి రోజున ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తే సినిమాకు మరింత ఆధ్యాత్మిక బలం చేకూరుతుందని టీమ్ భావిస్తున్నట్టు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సినీ వర్గాలు అంటున్నాయి. 'రామాయణం'లోని ఒక కీలక ఘట్టాన్ని ఆధారంగా చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు రాజమౌళి ఇప్పటికే వెల్లడించారు. ఇందులో మహేష్ బాబు శ్రీరాముడిగా కనిపించనున్నారని ప్రచారం సాగుతోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో ఆయన 'రుద్ర' అవతారంలో దర్శనమివ్వగా, ఆ లుక్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. కేవలం టైటిల్ గ్లింప్స్‌తోనే అంతర్జాతీయ స్థాయిలో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ ప్రాజెక్ట్ ప్రమోషన్లు రిలీజ్‌కు రెండేళ్ల ముందే ఇంటర్నేషనల్ లెవల్‌లో మొదలయ్యాయి. తాజాగా ఈ మూవీ అనౌన్స్‌మెంట్ టీజర్‌ను పారిస్‌లోని ప్రతిష్టాత్మక 'లే గ్రాండ్ రెక్స్' థియేటర్‌లో ప్రదర్శించనున్నారు. జనవరి 5న రాత్రి 9 గంటలకు బిగ్ స్క్రీన్‌పై ప్రత్యేక ఫార్మాట్‌లో గ్లింప్స్ ప్రదర్శన జరగనుంది. ఈ ఘనత సాధించిన తొలి ఇండియన్ సినిమాగా 'వారణాసి' చరిత్రలో నిలవనుంది. గ్లింప్స్‌ను బట్టి చూస్తే, సృష్టి ఆవిర్భావం నుంచి వారణాసి నగర ప్రాధాన్యత, యజ్ఞ యాగాలు, గుహలు, మణికర్ణిక ఘాట్, చినమస్తా దేవి ఉగ్రరూపం వంటి అంశాలు కథలో కీలకంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో రామాయణంలోని ఒక ప్రధాన ఘట్టాన్ని కథలో మిళితం చేస్తూ, మహేష్ బాబు రుద్రుడిగా, రాముడిగా ద్వంద్వ అవతారాల్లో కనిపించనున్నారన్న టాక్ వినిపిస్తోంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com